



# విజయభాను

విశాఖపట్నం, శనివారం 05-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 50 సంచిక : 324 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## భారత రాష్ట్రపతి కోవిద్‌తో వర్సిటీ వీసీ నాగేశ్వరరావు సమావేశం

### వర్సిటీని సందర్శించాలని ఆహ్వానం



విశాఖపట్నం: భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్‌తో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వర రావు గురువారం సాయంత్రం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యారు.


రాష్ట్రపతిగా నియమితులు కావడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు రాష్ట్రపతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం విశిష్టతను వివరించారు. ఏయూ రెండవ ఉపకులపతిగా చేసిన ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసారని గుర్తుచేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం తొమ్మిదో దశకంలో ఉందని, మరికొన్ని సంవత్సరాలలో శతాబ్ధి ఉత్సవాలను జరుపుకుంటోందని వివరిచారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రపంచంలోనే తొలిసాగిగా ఎంబిఏ విద్యను ప్రవేశ పెట్టిందని వివరించారు. వర్సిటీ విశిష్టతను, ప్రత్యేకతలను రాష్ట్రపతికి తెలియ జేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని సందర్శిం చాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాద్ కోవిద్ మాట్లాడుతూ గతంలో తాను ఒక పర్యాయం ఏయూను సందర్శించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. వర్సిటీ తరపున జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య బి.మోహన వెంక రామ్, సెనేట్ సభ్యులు కుమార్ రాజ, ఏయూ డిఫెన్స్ జాయింట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ దుర్బుద్ధికి

# గుణపాఠం చెప్తున్నాం

- భారత్‌దే ఆధిపత్యం
- చొరబాట్లను నిరోధిస్తాం
- అరుణ్ జైట్లీ




న్యూఢిల్లీ : పశ్చిమ సరిహద్దుల్లో భారతీయ సైన్యానిదే ఆధిపత్యమని రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. సరిహద్దుల ఆవలి నుంచి చొరబాట్లను నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శుక్రవారం లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ జమ్మూ-కశ్మీరులోకి ఉగ్రవాదులను పంపించే ప్రయత్నాలను పాకిస్థాన్ పెంచిందన్నారు. అయితే ఆ దేశానికి భారీగా నష్టం జరుగుతోందన్నారు. భారత బలగాలు నిరంతరం నిఘా పెడుతుండటంతో చాలా చొరబాటు యత్నాలను విఫలం చేయగలిగినట్లు తెలిపారు. నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన సంఘటనలు ఈ ఏడాది ఇప్పటి వరకు 285 జరిగాయని, వీటిలో ఎనిమిది మంది మరణించారని చెప్పారు. బీఎస్ఎఫ్, సైన్యం సంయుక్తంగా కాపలా కాస్తున్న అంతర్జాతీయ సరిహద్దు వెంబడి 221 సార్లు కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన సంఘటనలు జరిగాయన్నారు. ఉగ్రవాదులు మన దేశంలోకి చొరబడకుండా రాడార్లు, సెన్సర్లు, థర్మల్ ఇమేజెస్ వంటివాటిని ఉపయోగించడంతో పాటు నిఘాను పటిష్టం చేసినట్లు తెలిపారు.

డోక్లామ్ విషయంలో చర్చలకు అంగీకరించకుండా రోజుకో విధంగా హెచ్చరికలు చేస్తున్న చైనా ఆగడాలను ద ృష్టిలో ఉంచుకుని నావికా దళాన్ని పటిష్టం చేసే పనిలో భారత్ నిమగ్నమైంది. ఇందులో భాగంగా శత్రువులకు చిక్కకుండా భీకర దాడి చేయగల ఐఎన్ఎస్ కల్వారి సబ్‌మెరైన్‌ను నౌకదళం రంగంలోకి దించింది. 2005లో ఫ్రెంచ్ నేవీ సంస్థతో చేసుకున్న 3.7 బిలియన డాలర్ల ఒప్పందంలో భాగంగా మజ్‌గావ్ డాక్ నిర్మిస్తున్న ఆరు సబ్‌మెరైన్లలో ఐఎన్ఎస్ కల్వారి మొదటిది. రక్షణలో భాగంగా హిందూ మహాసముద్రంలో భారత సబ్‌మెరైన్ల సంఖ్యను మరింత పెంచాల్సి ఉంది. ప్రస్తుతం భారత్ దగ్గర కేవలం 15 సబ్‌మెరైన్లు మాత్రమే ఉంటే అదే చైనా నౌకాదళంలో ఇవి దాదాపు 60 వరకు ఉన్నట్లు అమెరికా రక్షణ సంస్థ పెంటగాన్ నివేదికలో తెలిపింది.

అలాగే మే నెలలో హిందూ మహాసముద్రం జలాల్లోకి చైనా ప్రవేశపెట్టిన డీజిల్ సాయంతో నడిచే యూన్ క్లాస్ జలంతర్గాములు రాడార్‌కు కూడా చిక్కడం లేదని సమాచారం. మరోవైపు పాకిస్థాన్ కూడా అణు జలంతర్గాముల కొనుగోలుపై కూడా దృష్టి సారించిన నేపథ్యంలో జల మార్గంలో భారత్‌కు యుద్ధ ప్రమాదాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. దీరెకాలిక ప్రణాళిక లేకపోవడం, యుద్ధంపై నిర్లక్ష్యం కారణంగా నావికా దళాన్ని బలపరచడంలో భారత్


తరువాయి 2లో


## శివకుమార్‌పై బిగుస్తున్న ఐటీ ఉచ్చు

- 3వ రోజూ కొనసాగుతున్న దాడులు
- ఇప్పటివరకూ రూ. 11.43కోట్ల నగదు స్వాధీనం
- రూ. 22కోట్ల విలువ చేసే ఆస్తిపత్రాలను గుర్తింపు



బెంగళూరు: కర్ణాటక ఇంధన మంత్రి డీకే శివకుమార్‌పై ఐటీ ఉచ్చు బిగుస్తోంది. ఆయన ఆస్తులు, వ్యాపార సంస్థలు, స్నేహితులు, బంధువుల ఇళ్లపై బుధవారం చేపట్టిన ఆదాయపు పన్నుశాఖ దాడులు శుక్రవారం కూడా కొనసాగుతూనే ఉన్నాయి. వరుసగా మూడోరోజు బెంగళూరు, దిల్లీల్లోని శివకుమార్‌కు చెందిన ఆస్తులపై ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్లీలోని సప్దర్‌గంజ్ ప్రాంతంలో గల మంత్రి నివాసంలో ఈ ఉదయం తనిఖీలు ప్రారంభించారు.

శివకుమార్ నివాసాలు, కార్యాలయాలపై రెండు రోజుల నుంచి ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించిన


తరువాయి 2లో


## నంద్యాలలో గెలవకుంటే రాజకీయ సన్యాసమే

- టీడీపీ ఓడితే అఖిలప్రియ రాజీనామా చేస్తారా?
- సవాల్‌ను స్వీకరించే దమ్ముందా?
- వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి



కర్నూలు: నంద్యాలలో గెలవకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ప్రకటించారు. టీడీపీ అభ్యర్థి ఓడితే మంత్రి భూమా అఖిలప్రియ రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. తన సవాల్‌ను స్వీకరించే దమ్ము టీడీపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు.

రాజీనామా విషయంలో తనకు డ్రామాలు తనకు చేతకాదని, అందుకే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖ పంపానని మోహన్‌రెడ్డి సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. శాసనమండలి మండలి చైర్మన్‌కు రాజీనామా లేఖ పంపినట్టు ఆయన వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించే దమ్ము టీడీపీకి ఉందా అని ప్రశ్నించారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా నంద్యాలలో తమదే గెలుపని విశ్వాసం వ్యక్తం చేశారు. శిల్పా కుటుంబం ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని చెప్పారు. 'దేవుడిచ్చిన దాంట్లో ఎంతోకొంత


తరువాయి 2లో


## సల్మాన్ ఖాన్ మళ్లీ సమన్లు : కోర్టుకు హాజరైన హీరో




జోధ్‌పూర్: బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ మరోసారి కోర్టుకు హాజరయ్యారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్న కేసులో జోధ్‌పూర్ సెషన్స్ కోర్టు సల్మాన్‌కి సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈకేసు వాదనను న్యాయస్థానం అక్టోబర్ 5కు వాయిదా వేసింది. గతంలోనూ జింకను చంపిన కేసు, హిట్ అండ్ రన్ కేసులోనూ సల్మాన్ పలుమార్లు కోర్టు విచారణకు హాజరైన విషయం తెలిసిందే.






## టేకిట్ ఈజీ



మా పార్టీలోకి రావడం మాకెంతో ఆనందంగా ఉంది. మీరు చేసిన సవాల్ ఎలా స్వీకరిస్తారో వేచి చూడాలి మరి!!

## 30వ వార్డులో డ్రెయిన్లలో పూడిక తీయండి

- అల్లిపురం మార్కెట్‌ను పరిశుభ్ర పరచండి
- రహదారిపై ఆక్రమణలు లేకుండా చూడండి
- డ్రెయిన్లలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి జోన్-3 కి చెందిన 30వ వార్డు అల్లిపురం మార్కెట్, నేరేళ్ళ కోనేరు, గోకుల్ థియేటర్ ప్రాంతాలలోని డ్రెయిన్లలో పూడిక తీసి పరిశుభ్రం చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం 30వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి పారిశుధ్య కార్మికులు, సిబ్బంది హాజరు పట్టీలను, బయోమెట్రిక్‌ను పరిశీలించారు. నిర్ణీ సమయం మించిన తరువాత హాజరు కోసం వచ్చిన నలుగురు సిబ్బందిని అనుమతించలేదు. అనంతరం అల్లిపురం మార్కెట్ షాపులను పరిశీలించి చెత్త పేరుకు పోయి


తరువాయి 2లో

## గృహనిర్మాణ లబ్దిదారుల ఎంపిక గ్రామసభలు

ఆలమూరు : ఆలమూరు మండల పరిధిలోని మడికి, ఆలమూరు, చొప్పెల్ల, చెముడులంక, జొన్నాడ, మూలస్థాన అగ్రహారం గ్రామాలలో శుక్రవారం ఆయా గ్రామ సర్పంచ్‌లు జి.సీతామహాలక్ష్మి, గంధం బంగారుబాబు, మెర్ల సత్యవతి గోపాలస్వామి, బుడ్డిగ వీరవెంకట్రావు, చాపల రూతియ్య, వై వెంకాయమ్మల అధ్యక్షతన గృహ నిర్మాణదారుల ఎంపిక గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో టీమ్ అధికారులు ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజులు పాల్గొని సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు జన్మభూమి కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు లబ్దిదారుల ఎంపికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెజ్ డేటా, పల్స్ సర్వే డేటా ప్రకారం గతంలో మంజూరై నిర్మాణం కాని లబ్దిదారులు ప్రస్తుత స్థితిని పరిశీలించి, గ్రామ కార్యదర్శి, విఆర్వోలు, క్షేత్ర సహాయకులు నమోదు చేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, వర్క్ ఇనస్పెక్టర్లు యడ్ల సత్యనారాయణ, పి.సత్యనారాయణలు, ఆయా గ్రామ కార్యదర్శిలు కె.వి.ఎన్. మోహన్, ఎస్.వీర్రాజు, ఎమ్.శివకుమార్, ఆర్.ఎన్.వి.వి. సత్యనారాయణ, బి.వి. ప్రసాద్‌బాబు, యు.రేణు క, ఆయా గ్రామ విఆర్వోలు పాల్గొన్నారు.

## తక్షణము ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



రావులపాలెం : స్థానిక వైఎస్సార్సీపి కార్యాలయంలో పచ్చిపులుసు నారాయణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు, జిల్లా వైసిపి కార్యవర్గ సభ్యులు సత్తవరపు జమిందారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును, మంత్రులను కలసి ఎస్సీ, ఎస్‌టి, బి.సి., కాపు, బ్రాహ్మణ కార్పోరేషన్లు ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్యుల్లో ఉన్న పేద వారికి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు. గురువారం నంధ్యాలలో జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డి తమ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్యవైశ్యులందరికీ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆర్యవైశ్య రాష్ట్ర మహిళా కార్యదర్శి తాటికొండ లక్ష్మి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని గత మే నెలలో నిరాహార దీక్షలు చేసామని, రాష్ట్ర ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదని, వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి తమ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ముందుకు రావడంతో రాష్ట్ర ఆర్యవైశ్యులు జగన్‌కు కృతజ్ఞతలు తెలపాలని పిలుపునిచ్చారు. నంధ్యాలలో ఆర్యవైశ్యులందరూ వైసిపికి పట్టం కట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన్యం భాను, తాటికొండ పట్టాభిరామారావు, కంకటాల జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, గమిడి శివ ప్రసాద్, గమిడి రామకృష్ణ, నాళం వెంకటరత్నం, కంకటాల వీర వెంకట బుచ్చిరాజు, సుతాపల్లి నానారావు తదితరులు పాల్గొన్నారు.

## క్వెస్ట్ ఈజ్ సంస్థతో సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం



ఆనందపురం : మైక్రోసాఫ్ట్, హ్యూలెట్ & ప్యాకర్డ్ ఎంటర్‌ప్రైజెస్ శిక్షణ అనుబంధ సంస్థ అయిన క్వెస్ట్ ఈజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ ఎస్. వేణుగోపాల్ క్వెస్ట్ ఈజ్ ప్రతినిధి జాఫరీలు ఒప్పంద ధ్రువపత్రాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు కంపెనీలో ఇంటర్న్‌షిప్‌తో పాటు నూతన ఆవిష్కరణలపై కళాశాలలో సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించుటకు అవకాశాలు మరింత పెరుగుతాయి. అధునాతన సాంకేతికతపై సాయిగణపతి అధ్యాపకులు కంపెనీలో శిక్షణ పొందుటకు వీలు కలుగుతుంది. క్వెస్ట్ ప్రతినిధి జాఫరీ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు నూతన ఆవిష్కరణలు రావాలని కంపెనీలతో పాటు కళాశాలలు ఈ బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుటకు, ఉత్తమ ఫలితాలు సాధించుటకు కంపెనీలు కళాశాలలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాయన్నారు. క్వెస్ట్‌తో సాయిగణపతి కళాశాల ఒప్పందం విద్యార్థులకు ఉద్యోగావకాశాల్లో మరింత మేలు చేకూర్చనుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎం. మురళీ కృష్ణ, ప్లేస్‌మెంట్ అధికారి రమేష్ నాయుడు, స్పాక్ పి. జానీఖాన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సింధియా కూడలిలో నకాబంధి



గాజువాక: మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిది సింధియా కూడలి వద్ద ట్రాఫిక్ పోలీసులు, లా అండ్‌ఆర్డర్ పోలీసులు శుక్రవారం నకా బంది నిర్వహించారు. రహదారిపై వెళుతున్న పలు వాహనాలను, సంబందిత దృవ పత్రాలను తనిఖీ చేసారు. సి.పి ఆదేశాలమేరకు నకాబందిని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఆశాంఘిక శక్తులు, ఉగ్రవాద ముప్పు పొంచి వున్నదనే సమాచారం మేరకు ఈ నకాబందిని నిర్వహించినట్లు తెలిపారు.

వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించామని, సమాచారం లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమానపు వ్యక్తుల సమాచారాన్ని నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నకాబందిలో మల్కాపురం లా అండ్ ఆర్డర్ సి.ఐ. ఇ.కేశవరావు, ట్రాఫిక్ సి.ఐ. భాస్కరరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపులు గురించి మాట్లాడే అర్హత టిడిపికి లేదు

### జెడ్‌పి ప్రతిపక్ష నేత సాకా ప్రసన్నకుమార్

రావులపాలెం : పిరాయింపులు గురిం చి మాట్లాడే అర్హత టిడిపికి లేదని జిల్లా పరిషత్ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్ అన్నారు. తన స్వగృ హంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు మతి భ్రమించి మాట్లాడు తున్నారని గురువారం జరిగిన నంధ్యాల సభకు ప్రజాదారణ చేసి ఓర్వలేక ఇటువంటి అర్ధంపర్ధంలేని మాట్లాడుతున్నారని అన్నారు. నంధ్యాల సభలో ఓట్లకోసం వచ్చే వారిని అభివృద్ధి కోసం నిలదీయండి అని వైఎస్ జగన్ అంటే దానికి పెడర్ధాలు తీసి జగన్ రౌడి అని, ఫ్రాక్షనిస్టు అని అర్ధం పర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు.

రౌడీ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీయే అని ఆరోపించారు. అసెంబ్లి సాక్షిగా ప్రతిపక్షనేత ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే చంద్రబాబు వారి మంత్రులు జగన్ను నీ యంతు చూస్తామని బెదిరించిన సంఘటన ప్రజలందరూ చూసారని దుయ్యబట్టారు. మీ అర్ధంపర్ధం లేని ఆరోపణలతో వైఎస్ జగన్‌పై ప్రజలకున్న అభిమానాన్ని చెరపలేరని, ఇప్పటికే చంద్రబాబుకు ఎందుకు ఓటేసామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు.

## 3పంచాయితీ భవన నిర్మాణాలు పూర్తి మరో 5 వివిధ దశల్లో

ఆలమూరు : ఆలమూరు మండలంలో 3 గ్రామపంచాయితీ భవన నిర్మాణాలు పూర్తికాగా మరో 5 పంచాయితీ భవన నిర్మాణాలు వివిధ దశలలో వున్నట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. ఆలమూరు, చొప్పెల్ల, సూర్యాపేట గ్రామాలలో నిర్మాణాలు పూర్తి అయ్యి ప్రారంభోత్సవానికి సిద్ధంగా వున్నాయి. పెనికేరు, మూలస్థాన అగ్రహారం, బడుగువానిలంక, మోదుకూరు, మడికి గ్రామాలలో నిర్మాణాలు వివిధ దశలలో వున్నట్లు, ఇవి కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి జరుగుతున్నట్లు ఆమె వివరించారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

రావులపాలెం : మండలంలో మహిళలు ఘనంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించుకున్నారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భముగా తెల్లవారుఝాము నుండే అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాలక్ష్మి దేవి భృగ మహర్షి, ఖ్యాతిలకు వరలక్ష్మిగా పౌర్ణమికి ముందు శుక్రవారం జన్మించడంతో ఈ రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేసుకోవడం పూర్వం నుండి పారపర్యంగా సదాచారంగా వస్తోంది. శుక్రవారం అమ్మవార్కి విశేష కుంకుమార్చనలతోపాటు, హొమాది యాగాలు నిర్వహించారు. ముత్తయిదువులు, భర్తలతో కలసి వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్దలతో తమ గృహాల్లో ఆచరించారు. ముత్తయిదువులతో గృహాలన్నీ పండుగ శోభ సంతరించుకుంది. రావులపాలెం, కొమరాజులంక, ఈతకోట, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం వంటి పలు గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భముగా అమ్మవారి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు.

## ప్రధమలో ఎన్‌టీఆర్ వైద్యసేవ

విశాఖపట్నం : నగరంలో వెంకోజిపాలెం దరి వున్న ప్రధమ ఆసుపత్రిలో శుక్రవారం ఎన్‌టీఆర్ వైద్యసేవలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఎన్‌టిఆర్ వైద్యసేవను ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేస్తుందని చెప్పారు. అత్యుత్తమ సేవతత్పరణతో కల్గిన డాక్టర్లు ప్రధమ ఆసుపత్రిలో పనిచేస్తున్నారని, వారిద్వారా పేదలకు వైద్యం చేసే వీలు కల్పించడం సంతోషదాయకమన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ వైద్య సేవ విభాగంతో పాటు ఆరోగ్య రక్ష పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆసుపత్రి డైరెక్టర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య రక్షకు సంవత్సరానికి రూ. 1200లు చెల్లించి ఎన్‌టిఆర్ వైద్యసేవలో కన్నా ఎక్కువ వ్యాధులకు చికిత్స పొందగలరన్నారు. ఈహెచ్ఎస్, జర్నలిస్టుల హెల్త్ స్కీంలకు ప్రత్యేక రాయతీ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదినారాయణరావు, శశిప్రభ, లక్ష్మీకాంతమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలిత ఆసుపత్రి ఆవరణలో వినాయక పూజను ఘనంగి నిర్వహించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే హక్కు జగన్‌కు లేదు



భీమునిపట్నం : శుక్రవారం భీమునిపట్నం తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శాసనభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విడిది కార్యాలయంలో జరిగిన విలేకరల సమావేశంలో జగన్ నంద్యాల బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై తీవ్ర ఆరోపణలను భీమునిపట్నం తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. భీమిలీ డివిజన్ టిడిపీ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ జగన్‌వి మతిస్థిమితంలేని మాట్లని, పేదల పథకాలను సైతం విమర్శించడం తగదని అన్నారు. అధికారంలోకి రావడంకోసం చండీయాగం, తప్పుడు ప్రచారాలు చేస్తు నీచ సంస్కృతికి దిగజారిన జగన్‌కు ప్రత్యక్ష ఎన్నికలలో వైసీపీకి డిపోజిట్లు లేకుండా చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో అప్పికొండ అప్పలనాయుడు, పి యోగేశ్వరరావు, కె. అప్పలనాయుడు, జి. పోలిరాజు, కె. నాగరాజు, ఎం. సంజీవ్, వి. సత్యారావు, డి. శ్రీను, సీనియర్ నాయకులు. బి. గోపాలరావు, ఎస్ జోగారావు, ఆదర్శ హిందీ ప్రెమీమండలి అధ్యక్షులు కె.ఎస్. ఆర్. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



*అక్కయ్యపాలెం జగన్నాథపురంలో గల శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం, శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కనక దుర్గా దేవి అమ్మవారికి వెండి చీరతో అలంకారం చేయడమైనది.*

మొదటి పేజీ తరువాయి

## పాక్ దుర్బుద్ధికి గుణపాఠం చెప్తున్నాం

విఫలమైందని రక్షణ పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా వీలైనంత త్వరగా భారత నావికా దళాన్ని బలపరిచే ప్రయత్నాలు చేయాలని అబ్జర్వర్ రిసెర్చ్ ఫౌండేషన్స్‌లో రిసెర్చ్ ఫెలో పుషాన్ దాస్ సూచించారు.

డోక్లామ్ ప్రాంతంలో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ మరింత దూకుడుగా వ్యవహరించడంతో సైన్యాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. రక్షణ శాఖకు చెందిన అధికార ప్రతినిధి నిత్ వకాన్కెర్ దీనిపై స్పందించడానికి నిరాకరించారు. ప్రస్తుతం మన నౌకాదళంలో ఉన్న జలంతార్గములు రష్యా, జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నవే. ఇవన్నీ 20 ఏళ్ల కిందట నాటివే. కొత్తగా మరికొన్నింటిని 2025 నాటికైనా సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## శివకుమార్‌పై బిగుస్తున్న ఐటీ ఉచ్చు

విషయం తెలిసిందే. దిల్లీ, బెంగళూరులో మొత్తం 39 చోట్ల ఏక కాలంలో తనిఖీలు చేపట్టారు. మరో 23 చోట్ల సోదాలు నిర్వహించారు. దాదాపు 300 సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొనగా.. ఇప్పటి వరకూ మొత్తం రూ. 11.43కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. శివకుమార్ సన్నిహితుడు, విధాన పరిషత్తు సభ్యుడు రవి నివాసం నుంచి రూ. 22కోట్ల విలువ చేసే ఆస్తిపత్రాలను గుర్తించారు. కాగా.. శివకుమార్ ఇంట్లో 5 లాకర్లను ఐటీ అధికారులు గుర్తించి.. వీటిలో రెండింటిని తెరిచారు. మిగిలిన లాకర్లను తెరిచేందుకు శివకుమార్ ఒప్పుకోకపోవడంతో నిపుణుల సాయంతో తెరిపించేందుకు ప్రయత్నిస్తున్నారు.

మరోవైపు ఐటీ దాడులపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ దాడి అని కాంగ్రెస్ ఆరోపించింది. కాగా.. గుజరాత్ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్ తన ఎమ్మెల్యేలను ఇటీవల బెంగళూరుకు తరలించింది. ఈ ఎమ్మెల్యేల వ్యవహారాలను శివకుమార్ పర్యవేక్షిస్తున్నారు.

## నంద్యాలలో గెలవకుంటే రాజకీయ సన్యాసమే

మేం తిరిగి ఇస్తున్నాం. ఇన్నేళ్లు మచ్చలేని రాజకీయాలు చేశాం. ఇకపై కూడా నంద్యాల ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకుంటామ'ని చక్రపాణిరెడ్డి అన్నారు.

## 30వ వార్డులో డ్రెయిన్లలో పూడిక తీయండి

ఉండడాన్ని గమనించి తక్షణం పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. తదుపరి మార్కెట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నున్న ఫిష్ మార్కెట్ , కూరగాయల మార్కెట్‌లను పరిశీలించి కాలువలలో చెత్త పూడుకుపోవడం, మురుగు నీరు నిల్వ ఉండడం, దుర్వాసన కలిగి ఉండడం, ప్రజా మరుగుదొడ్డి ఉపయోగంలో లేకుండా ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మార్కెట్‌లోని షాపులలో వ్యాపారం నిర్వహించకుండా రోడ్డును ఆక్రమించి దుకాణాలు నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రయిన్లలో చెత్తను తొలగించడాన్ని పర్యవేక్షించారు. నేరేళ్ళ కోనేరులో రహదారిపై ఆటోలను మరమ్మత్తులు, రంగులు వేయడానికి నిలిపిఉంచి పారిశుధ్యానికి ఆటంకం కలగజేయడంతో బాటు, రహదారులను ఆక్రమించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెగ్యులేట్ చేయాలని జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఏసిపి అమ్మాజీని ఆదేశించారు.

అనంతరం ఏడుగుళ్ళ స్లమ్‌ను పరిశీలించి గృహాలు నిర్మాణం కాకపోవడాన్ని ప్రశ్నించగా, కోర్టులో వివాదం ఉన్నందున జాప్యం జరుగుతున్నట్లు వివరించారు.

రోడ్లను ఆక్రమించినందున పారిశుధ్యం ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. నగర పారిశుధ్యానికి ఆటంకం లేకుండా, నిర్దేశించిన విధులను సకాలంలో సక్రమంగా నిర్వహించకపోతే కఠినచర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఇ.ఇ మహేష్, ఏసిపి అమ్మాజీ, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

- ప్రజలు ఆహ్లాదంగా సేదతీరే సదుపాయాలు కల్పించాలి
- హరిత, సుందరీకరణ సంస్థ సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి: పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత నివ్వాలని, పట్టణాల్లో ప్రజలు సేదతీరేందుకు ఆహ్లాద వాతావరణం ఏర్పర్చాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. శుక్రవారం రాత్రి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత హరిత, సుందరీకరణ సంస్థ పనితీరు, భవిష్యత్తు కార్యక్రమాలను యంలో సమీక్షించారు. సుందరీకరణ, హరిత వాతావరణ సృష్టిలో స్థానికులను, పాఠశాల విద్యార్ధులలో పచ్చదనం ద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, మొక్కలు నాటే అంశాల్లో చైతన్యం నింపాలని ముఖ్యమంత్రి అధికారులను కోరారు.

స్థానిక సంస్థలను, సంక్షేమ సంఘాలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

నాటిన మొక్కలు ఎంత వరకు పెరిగాయి? పచ్చదనం ఎంత శాతం వృద్ధి చెందింది? మన కృషి ఎంతవరకు ఫలించింది?అనే అంశాలపై తరచూ సమీక్షిస్తూ తదనుగుణ, తదనంతర కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నగరాలు, పట్టణాల్లో సుందరీకరణ, పచ్చదనం సృష్టిలో మహిళలను భాగస్వాములను చేయాలని కోరారు. ఉద్యాన వనాల సృష్టిలో కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని, సంయుక్తంగా నిర్వహించే విధానాలను పాటించాలన్నారు.

నగరాలు, పట్టణాల సుందరీకరణతో ఒక ఆహ్లాదవాతావరణం నెలకొటుందని, మానసికోల్లాసం కలుగుతుందని, పర్యాటకం అభివృద్ధికి మార్గం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

మొక్కలు నాటే పరిస్థితి నుంచి చెట్ల నాటే దశకు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిదని, పర్యావరణ పరిరక్షణకు హరితవనాల సృష్టికి సాంకేతికతను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

వృక్షనిధి (ట్రీబ్యాంకు) ఏర్పాటు చేసి చెట్లను కాపాడాలని ముఖ్యమంత్రి కోరారు. యధాతథంగా పెకిలించి తీసుకువచ్చిన వృక్షాలను మరో చోట నాటేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. చెట్లను కొట్టేయడానికి వీల్లేదని,పెకిలించి తీసుకువచ్చి నాటే అవకాశం ఉంటే తప్పక వాటిని కాపాడి తీరాల్సిందేనన్నారు.

కాన్సెప్టు పార్కుల రూపకల్పన, అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత హరిత, సుందరీకరణ సంస్థ (ఎ.పి.యు.జి.బి.సి) సూచనలు, సలహాలను ఇవ్వాలని కోరారు.

విజయవాడ, విశాఖ, తిరుపతిలో సంస్థకు జోనల్ కార్యాలయాల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ప్రజెటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు.

బహిరంగ ప్రదేశాలు, ఖాళీ ప్రదేశాలు, కాల్వ ఒడ్డు ప్రాంతాలు, నదీముఖద్వారాలు, జలవనరుల ప్రాంతాలు, రహదారుల పక్క ప్రదేశాలు, రహదారి మధ్య ప్రదేశాలు, సంస్థల ప్రాంగణాల్లో పచ్చదనం సృష్టించడం, సుందరీకరించడం తమ సంస్థ లక్ష్యాలని వివరిస్తూ ఇప్పటిదాకా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంత హరిత, సుందరీకరణ సంస్థ సేవలు పొందుతున్న జాబితాలో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ), పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలు, దేవాలయాలు, టిటిడి, జలవనరుల శాఖ, విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులు, జాతీయ రహదారులు, పట్టణ ప్రాంత అభివద్ధి సంస్థలు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఉన్నాయని అధికారులు వివరించగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఇప్పటి దాకా తమ సంస్థ రాష్ట్రంలో 145 పార్కుల సుందరీకరణ చేపట్టిందని, అలాగే జవనరుల ముఖద్వారాలు 26, రహదారులు, రహదారుల మధ్య ప్రదేశాలు, ట్రాఫిక్ కూడళ్లు తదితర 352 ప్రదేశాల్లో సుందరీకరణ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అరవై ఎనిమిది చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాలు, 5 కొండ ప్రాంతాల్లో వివిధ రకాల ఫల, పుష్ప మొక్కలు నాటిందని సంస్థ అధికారులు.వివరించారు. రాష్ట్రంలోని 23 దేవాలయాల్లో, 11 విశ్వవిద్యాలయాల్లో, 12 వైద్యశాల్లో, 8 జాతీయరహదారుల పక్కన సుందరీకరణ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

మొత్తం 650 కార్యక్రమాల మీద దృష్టి పెట్టామని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో సమగ్ర సుందరీకరణ, మొక్కలు నాటే నమూనాల రూపకల్పన, శిక్షణ, సామర్థ్య అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని ముఖ్యమంత్రి సూచించగా అధికారులు వివరణ ఇచ్చారు. విశాఖ, విజయవాడ, శ్రీకాళహస్తిలలో కేంద్రీయ మొక్కల పెంపక కేంద్రాలున్నాయని, అలంకరణ మొక్కలు, పొదల మొక్కలు, ఖర్జూర జాతి మొక్కల అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని పురపాలక సంఘాలలో ప్రధాన రహదారి మధ్య సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు చేసి మొక్కలనునాటి సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి కోరారు. తిరుపతి అవిలాల చెరువు, తిరుమలలో ల్యాండ్ స్కేప్ అభివృద్ధి ఏర్పాట్లు, అందుకు బృహత్తర ప్రణాళిక తయారు చేశామని, ఈ అంశంలో టీటీడీకి సహకారం అందజేస్తామని అధికారులు తెలిపారు.

# 24 x 7 నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయానికి ఈ కింది నెంబర్‌లో సంప్రదించండి - ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్

విశాఖపట్నం : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని విశాఖపట్నం జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను 24x7 నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించడం ఇప్పటికే జరుగుతోందని పర్యవేక్షక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని ఏ ప్రాంతంలో కూడా విద్యుత్ కొరత కారణంగా విద్యుత్ కోతలు విధించడం లేదు. వర్షాలు మరియు గాలుల వలన అక్కడక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నదన్నారు. ఈ విధమైన అంతరాయాన్ని ఎప్పటికప్పుడు తమ సిబ్బంది సరిచేయడం జరుగుతున్నదని, విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని మరియు ఇతర సమస్యలను గూర్చి వినియోగదారులు విద్యుత్ కాల్ సెంటర్ నెం. 1912 (టోల్ ఫ్రీ)కి కాకుండా తమ పరిధిలోని విద్యుత్ శాఖ డి.ఇ., ఎ.డి.ఇ., మరియు ఎ.ఇ.లకు తెలియ జేయవచ్చునని విశాఖ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

**సర్కిల్ ఆఫీస్ :**

| | |
|---|---|
| ఎస్ఇ. (ఆపరేషన్) - వివిఎస్‌పి | - 9440812487 |
| డిఇ (టెక్నికల్) - వివిఎస్‌పి | - 9440812492 |
| ఎల్ఎంసి - వివిఎస్‌పి | - 7382299975 |

**డిఇ జోన్ -1 పరిధి (ఏరియా)** : వాల్తేరు, జగదాంబ, దొండపర్తి, సీతమ్మధార, ఆర్.కె. బీచ్, ఎం.వి.పి. కాలనీ, సిరిపురం, మద్దిలపాలెం, అక్కయ్యపాలెం, హెచ్‌బి కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్

| | |
|---|---|
| డిఇ జోన్ -1 | - 9440812488 |
| ఎడిఇ (డిస్ట్రిబ్యూషన్స్) | - 9440812497 |
| ఎడిఇ ( వాల్తేరు ) | - 9440812499 |
| ఎడిఇ ( దొండపర్తి ) | - 9440812500 |
| ఎడిఇ ( సీతమ్మధార ) | - 9440812498 |

**డిఇ జోన్ -2 పరిధి (ఏరియా )**

గాజువాక, మింధి, వడ్లపూడి, ఆటోనగర్, మల్కాపురం, శ్రీహరిపురం, పెదగంట్యాడ, చినగంట్యాడ, కంచరపాలెం, ఎన్ఎస్‌టిఎల్, మురళీనగర్, మర్రిపాలెం

| | |
|---|---|
| డిఇ జోన్ - 2 | - 9440812489 |
| ఎడిఇ (గాజువాక) | - 9440812505 |
| ఎడిఇ (కంచరపాలెం) | - 9440812502 |
| ఎడిఇ (మల్కాపురం) | - 9440812504 |

**డిఇ - జోన్ 3 పరిధి (ఏరియా)**

గోపాలపట్నం, సింహాచలం, పెందుర్తి, వేపగుంట, ఆరిలోవ, మధురవాడ, పి.ఎం. పాలెం, సాగర్‌నగర్, భీమిలి, చిట్టివలస, ఆనందపురం

| | |
|---|---|
| డిఇ - జోన్ 3 | - 9490606924 |
| ఎడిఇ (గోపాలపట్నం) | - 9440812503 |
| ఎడిఇ (పెందుర్తి) | - 9440812809 |
| ఎడిఇ (మధురవాడ) | - 9440812501 |
| ఎడిఇ (భీమిలి) | - 9490610695 |

**డిఇ అనకాపల్లి పరిధి (ఏరియా)**

అనకాపల్లి, అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి, కొండప్రోలు, పాయకరావుపేట

| | |
|---|---|
| డిఇ (అనకాపల్లి) | - 9440812490 |
| ఎడిఇ (అనకాపల్లి) | - 9440812506 |
| ఎడిఇ (అచ్యుతాపురం) | - 9491049791 |
| ఎడిఇ (యలమంచిలి) | - 9440812508 |

**డిఇ నర్సీపట్నం పరిధి (ఏరియా)**

నర్సీపట్నం, కోటవురట్ల, రోలుగుంట, కొయ్యూరు, నాతవరం, గొలుగొండ, చోడవరం, కె.కోటపాడు, వడ్డాది, రావికమతం

| | |
|---|---|
| డిఇ (నర్సీపట్నం) | - 9491049790 |
| ఎడిఇ (నర్సీపట్నం టౌన్) | - 9440812509 |
| ఎడిఇ (నర్సీపట్నం రూరల్) | - 9440812513 |
| ఎడిఇ (చోడవరం) | - 9440812507 |
| ఎడిఇ (వడ్డాది) | - 9491049792 |

**డిఇ పాడేరు పరిధి (ఏరియా)**

పాడేరు, జి. మాడుగుల, ముంచింగిపుట్, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, చింతపల్లి, జి.కె. వీధి, హుకుంపేట, పెదబయలు

| | |
|---|---|
| డిఇ (పాడేరు) | - 9440812491 |
| ఎడిఇ (పాడేరు) | - 9440812511 |
| ఎడిఇ (అరకు) | - 9440812510 |
| ఎడిఇ (చింతపల్లి) | - 9491049793 |

విద్యుత్ సమస్యలు కలిగిన వారు పై నెంబర్లకు 24x7లో ఫిర్యాదులు చేయవచ్చునని పర్యవేక్షక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

### పైడివాడ అగ్రహారంలో

# ఉచితంగా ఎల్ఇడి బల్బులు పంపిణీ



విద్యుత్ వినియోగదారులకు బల్బులను పంపిణీ చేసిన ఎ.దుర్గినాయుడు

**- ఎంపీటీసీ అక్కిరెడ్డి దుర్గినాయుడు**

సబ్బవరం: మండలంలో పైడివాడ అగ్రహారం గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా రామాలయంలో పీతపాలెం, గంద్రేడివానిపాలెం మరియు పైడివాడ అగ్రహారం విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా ఆర్ఇసిఎస్ ఇచ్చిన ఎల్ఇడి బల్బులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్ ఎంపీటీసీ అక్కిరెడ్డి దుర్గినాయుడు, మాజీ సర్పంచ్ బొబ్బరి కన్నారావు, ఉప సర్పంచ్ బొబ్బరి సత్యారావు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్ ఎంపీటీసీ అక్కిరెడ్డి దుర్గినాయుడు మాట్లాడుతూ ఒక విద్యుత్ వినియోగదారుడికి ఉచితంగా రెండు ఎల్ఇడి బల్బులను పంపిణీ చేశామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్ఇడి బల్బుతో విద్యుత్ ఆదా అవుతుందని కరెంట్ బిల్లు కూడా తక్కువగా వస్తుందని అన్నారు. అనంతరం ఎల్ఇడి బల్బులు వినియోగించడం ద్వారా కరెంట్ బిల్లు తగ్గుతుందని ఎల్ఇడి బల్బులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి, మాజీ పాల సొసైటీ అధ్యక్షుడు కొన సత్యనారాయణ, వార్డు మెంబర్లు అక్కిరెడ్డి చిన్ననాయుడు, గ్రామ పెద్దలు, ఆర్ఇసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు మరోసారి ముద్రగడ యత్నం

కిర్లంపూడి : మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం శుక్రవారం మరల పాదయాత్రకు బయలుదేరారు. ఆయన్ని గేటువద్ద పోలీసులు అడ్డుకున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు పాదయాత్రకు అనుమ్తి అవసరమని పోలీసులు చెప్పారు. అనుమతులు తమకేనా అంటూ ఈ సందర్భంగా ముద్రగడ ప్రశ్నించారు.

## పెదలబుడు గ్రామ పంచాయితీ అభివృద్ధికై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దత్తత గ్రామం పెద లబుడులో జరుగుచున్న అభివృద్ధి కార్య క్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన పెదలబుడు గ్రామ పంచాయితీలో అమలగుచున్న ముఖ్యమంత్రి హామీలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను అధికారు లతో సమీక్షించారు. పెదలబుడు గ్రామాన్ని ఒడిఎఫ్ గ్రామంగా ప్రకటించినందున గ్రామంలో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయి నందున వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొని రావడానికి గ్రామ స్తులను చైతన్యం చేయాలని అధికారులను కోరారు. ఆ గ్రామంలో ఎవరైనా మా ఇంటికి మరుగుదొడ్డి సదుపాయం లేదని ఫిర్యాదు వచ్చినా, తన దృష్టికి వచ్చినా సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. ఎన్టీఆర్ జలసిరి పథకం కింద ఆ గ్రామానికి మంజూరైన 21 బోర్ వెల్స్ తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలి, వాటికి సోలార్ విద్యుత్ గాకుండా సాధారణ విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని గ్రామస్తులు కోరుకుంటున్న నేపథ్యంలో ఇపిడిసిఎల్ అధికారులతో ముఖాముఖీ చర్చలు ఏర్పాటు చేయాలని ఎపిడి డ్వామా ఆనందరావును ఆదేశించారు. పెద బయలు పంచాయితీలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా ఎన్ఆర్ఇజి కన్వర్జెన్స్‌తో జరుగుచున్నందున కార్యక్రమాల పురోగతిని డ్వామా ప్రాజెక్టు అధికారి ఆనందరావు కలెక్టర్‌కు వివరించారు. మిషన్ అంత్యోదయ పథకం అమలుకు జిల్లాలో 185 గ్రామాలు ఎంపిక చేస్తున్నామని, మిగతా గ్రామాలతో పాటు ముందుగా పెదలబుడులో ఈ పథకం ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఇంకా గృహ నిర్మాణం, చెక్ డ్యాముల నిర్మాణం, స్మశానవాటికల నిర్మాణం, రోడ్లు, ఆర్‌డబ్ల్యూఎస్ గొర్రెల పెంపకంపై సమీక్షించారు. పెదలబుడు గ్రామంలో 202 దీపం కనెక్షన్లు పంపిణీ చేశామని అధికారులు తెలుపగా 202 ఇళ్లకు వెళ్లి సర్వే చేసి నివేదికను ఇవ్వవలసినదిగా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి సత్యసాయి శ్రీనివాస్, ముఖ్య ప్రణాళికాధికారి శాస్త్రి, జిల్లా పర్యాటక శాఖాధికారిణి కె.జ్ఞానవేణి, పూర్వ అదనపు జాయింట్ కలెక్టర్ డి.వి.రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల వలంటీర్ల సేవలు అభినందనీయం



సింధియా: ఎం.ఆర్. వాక్సినేషన్(మీజిల్స్, రూబెల్లా టీకా) కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక వలంటీర్ల సేవలు అభినందనీయమని జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రామం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

మల్కాపురంలోని సెయింట్‌ఆన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వాలంటీర్ల అభినందన కార్య క్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత మూడు రోజులుగా పారిశ్రామిక ప్రాంతంలోని 45, 46, 47, 49 వార్డులోని 15 పాఠశాలలో 30మంది జాతీయ సేవా పథక కార్యకర్తలు దాదాపు 5 వేల మంది బాలలకు టీకా లను వెయ్యడంలో వైద్య సిబ్బందికి సహకరిరంచడం అభినందించదగ్గ విషయమని అన్నారు.

ఇదే స్ఫూర్తిని అన్ని సామాజిక అంశాలలో కార్యకర్తలు కనబర్చాలని కోరారు. జాతీయ సేవా పథక సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ అధ్యక్షతన జరిగిన ఈ కార్య కమంలో యూనిట్-3 ప్రోగ్రాం అధికారి డి.నాగ మణి, యూనిసెఫ్ పీర్‌లీడర్లు, జాతీయ సేవా వలంటీర్లు పాల్గొన్నారు.

## సింహగిరీశునికి 7న కరాళ చందన సమర్పణ

సింహాచలం : సింహాద్రిపై కొలువుతీరి ఉన్న వరహాలక్ష్మీ నృసింహ స్వామివారికి ఈ నెల 7న అంటే శ్రావణ పౌర్ణమి సందర్భంగా కరాళ చందనం సమర్పించనున్నట్లు ఆలయ వైదిక వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు వైశాఖ శుద్ధ తదియ, వైశాఖ పూర్ణిమ, జ్యేష్ఠ పూర్ణిమ, ఆషాఢ పూర్ణిమ వరకు స్వామివారికి 5మణుగుల చందనంను అర్చకస్వాములు సమర్పించారు. సోమవారం శ్రావణ పౌర్ణమి సంధర్భంగా కరాళ చందన సమర్పణ జరుగనుంది.

### శతాధిక వృద్ధురాలు మృతి

లక్కవరపుకోట: స్థానిక గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బంగారు రమణమ్మ (104) శుక్రవారం మృతి చెందారు. ఈమెకు ఇద్దరు కొడుకులు, 4గురు ఆడపిల్లలు కలరు. మొత్తం కుటుంబ సభ్యులు 90 వరకు వుంటారు. ఈమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఆస్ట్రాలజీ హిలింగ్ సొసైటీ అధ్యక్షులు ఆదివిష్ణుమూర్తిగుండెపోటుతో మృతి



మాధవధార : మాస్టర్ సివివి-వైఎవిఎం 999 ఆస్ట్రాలజీ హిలింగ్ సొసైటీ మాధవధార అధ్యక్షులు ఎండా ఆదివిష్ణుమూర్తి గుండె పోటుతో శుక్రవారం మృతి చెందారు. ఆధ్యాత్మిక గురువుగా ఆధ్యాత్మిక తరగతులను ప్రతి శనివారం, ఆదివారం నిర్వహించి ఆధ్యాత్మిక గురువుగా పేరు ప్రఖ్యాతులు పొందారు. అదే విధంగా పేద ప్రజలకు ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేసే వారు. పలు ఆధ్యా త్మిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈయన భౌతికకాయాన్ని మాస్టర్ సివివి- వైఎవిఎం 999 ఆస్ట్రాలజీ హిలింగ్ సొసైటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు సనపల సీతారామాంజనేయులు, పూజారి మధుసూదనరావు, మాధవదార గ్రామ ప్రజలు నివాళులర్పించారు. అనంతరం మాధవదార స్మశానవాటికలో అంత్య క్రియలు నిర్వహించారు.

## ఇంటిపన్నుల విషయములో ఓ అధికారి చేతివాటం

**- లబోదిబోమంటున్న గ్రామస్తులు - పుష్కలంగా రాజకీయ నాయకుల అండదండలు - పట్టించుకొని ఉన్నతాధికారులు**




పరవాడ : పరవాడ మండలము వెన్నెలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇల్లుకుమరియు గొర్లివానిపాలెంపంచాయితీ పరిదిలో గల జెఎన్ఆర్ఎం గృహంలో (బసవతారక్ రామన గర్) నివశించే వారి వద్ద నుండి పంచాయితీ అధికారి ఇంటి పన్నులు అధికంగా వసూలూ చేస్తున్నారుఅని అరోపణలు వినిపిస్తున్నాయి. నిరుపేదలుయిన వీరు ఇంటిపన్నులు ఎక్కువగా వసూలు చేయడం వలన(ఒకొక్క ఇంటి వద్ద నుండి సుమారు 4వేలు నుండి 6వేలు వరుకు) ఇంటి పన్నులు కట్టికోలేక లభోధిభోమంటున్నారు. ఇటీవల ఈఅధికారిపై ప్రజావాణిలో కూడా పిర్యాదు చేసారు.ఈ పిర్యాదు పై ప్రజావాణిలోస్పందించి ఈ పంచాయితీ అధికారిపై సమగ్ర విచారణ జరపాలి అని జిల్లా అధికారులు పరవాడ మండల పరిషత్ అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారి సమాయానికి కార్యాలయానికి హజరు అవ్వరు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమయపాలన పాటించని మండల అధికారి క్రిందస్థాయి అధికారి పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడవల్సిందే. పంచాయితీ అధికారికి మండల అధికారులు, రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అధికారి పై మరల జిల్లా అధికారులుకు, అవినీతి నిరోధికశాఖకు ఫిర్యాదు చేస్తామని భాధితులు చేపుతున్నారు. ఇప్పటికీ అయిన ఉన్నతాధికారులు స్పందించి ఇంటిపన్ను అధికంగా వసూలు చేయడం పై సమగ్ర విచారణ జరపి సదరు అధికారి పై చర్యలు తీసుకొని మరల ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.

### పండగ పూట విషాదం

## రావలమ్మపాలెంలో వ్యక్తి మృతి



మృతి చెందిన లాలం శ్రీనివాసరావు

సబ్బవరం: మండలంలోని రావలమ్మపాలెం గ్రామంలో పండగ పూట విషాధచాయలు అలు ముకున్నాయి. కుళ్ళి కాలువ గొడవలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానిక మల్లేశ్వరరావు చెప్పిన వివరాలు ప్రకారం రావలమ్మపాలెం గ్రామంలో లాలం శ్రీనివాస్(40), లాలం సత్యవతి(30) ఇరువురు ఇద్దరు పిల్లలతో కొన్నేళ్ళుగా నివాసం వుంటున్నారు. మృతుడు లాలం శ్రీనివాస్ ఒక ప్రైవేట్ కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. అతని భార్య లాలం సత్యవతి అచ్యుతాపురంలో బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తుంది. అయితే మూడు రోజులుగా తమ ఇంటి దగ్గర మురుగునీటి కాలువ విషయమై లంక అప్పల నాయుడు, లంక వరలక్ష్మి, లంక అప్పారావు, లంక చిన్నమ్మలుతో గొడవలు పడుతున్నారు. గురువారం రాత్రి లాలం శ్రీనివాస్ భార్య ఉద్యోగంలో ఉండగా లంక అప్పలనాయుడు కుటుంబ సభ్యులు పైన తెలిపిన వారు నలుగురు లాలం శ్రీనివాస్‌పై రాళ్ళతో దాడి చేశారని క్రిండ పడిపోయినా నలు గురు వ్యక్తులు దాడి చేసి చంపేశారని లాలం శ్రీనివాస్ కుమార్తె తెలిపిందని ఎస్ఐ టి.మల్లేశ్వరరావు విలేకర్లకు శుక్రవారం తెలియజేశారు. శ్రీనివాస్ భార్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. హుటాహుటీన పోలీసులు రావలమ్మపాలెం గ్రామం వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ టి.మల్లేశ్వరరావు తెలిపారు.

# ముగిసిన భజన గురువుల శిక్షణ

సింహాచలం : రాష్ట్ర దేవాదాయ శాఖ , హిందూ ధర్మ ప్రచార ట్రస్ట్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింహాద్రినాధుని కొండపై 15 రోజులపాటు జరిగిన భజన గురువుల శిక్షణ శుక్రవారంతో పూర్తీ అయ్యింది . ఈ సంధర్భంగా కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ శిక్షణ పూర్తీ చేసిన భజన గురువులకు సర్టిఫికెట్ లను అందజేశారు. వీటితోపాటు 15 రోజులకు గాను స్టైఫెండ్ కూడా అందజేశారు. తొలుత కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ సింహాద్రినాధుని చిత్రపఠానికి తులసీమాలవేసి, జ్యోతిప్రజ్వలన చేసారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భగవంతుని కీర్తించేందుకు, స్మరించేందుకు కల అనేక సేవల రూపాలలో ఒకటి.పదిమందీ కలుసుకునే వేదిక. దేవాలయములలో, ఇతర ప్రార్థనా స్థలములలో గుంపుగా కొందరు చేరి సాగించు స్మరణం భజనగా వ్యవహరిస్తారు. భజన వల్ల మనసు, నాడీవ్యవస్థ ఉత్తేజితమవుతాయి.సామూహికంగా భగవన్నామావళిని లయబద్ధంగా గొంతు కలిపినపుడు మనసు అలౌకిక ఆనందంలో తేలుతుంది.పదిమందితో కలిసినపుడు తాత్కాలికంగా సమస్యలన్నీ మరచి, భగవంతుని భజించడం వల్ల మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది.అలసటను మరచిపోయి నూతన ఉత్తేజం పొంది ఉత్సాహవంతులు అవుతారు.పాటలకు అనుగుణంగా తాళం వేయడం, పాడే వారితో గొంతు కలిపి, భక్తిపారవశ్యంలో ఓలలాడటం ద్వారా మానసికానందంలో మునిగి తేలుతారు.భజనవల్ల హృదయస్పందన బాగుంటుంది. గుండె పనితీరు మెరుగుపడుతుంది. దురాలోచనలు దూరమై, చైతన్యం పెరుగుతుంది. రెండుచేతులూ కలవడం వల్ల నాడులు ఉత్తేజమవుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. క్రమపద్ధతిలో సాగే శృతిలయల వల్ల ఆల్ఫా, తీటా, డెల్టా తరంగాలు విడుదలవుతాయి. శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళుతుంది.దిగుళ్లు దూరమవుతాయి.మనసుకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ప్రస్తుత ప్రపంచపు పనితీరు ఎలా ఉంది? ఎంతమంది ఆనందంగా జీవిస్తున్నారు? ఎందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం ఏదో ఒక దాని కొరకు పరితపిస్తున్నారు? గడపవలసిన జీవితం ఏమిటి? జీవిస్తున్న జీవన విధానం ఏమిటి? ప్రతి ఒక్కరు సైన్సువ్యామోహంలో, శరీరం సుఖంలో ఇంద్రియాల వినోదంలో సాంప్రదాయపు ముసుగులో సహజత్వాన్ని కోల్పోయి, సమాజం అశాంతికి నిలయమైన ప్రకృతి కళావిహీనమై మానవుని మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. అందువలన సైన్సు యొక్క స్వైర విహారానికి కళ్లెం వేసి ఆధ్యాత్మికతను నిర్భంధంగానైనా ప్రవేశపెట్టవలసిన అవసరం ఉందన్నారు. అలా చేస్తేనే నైతిక విలువలు పెరుగుతాయని కార్యనిర్వాహణాధికారి అన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### రష్యాపై అమెరికా ఆంక్షలు

రష్యాపై అమెరికా ఆంక్షలు విధించింది! ఇప్పటికే రష్యాపై అమెరికా ఆంక్షలు ఉన్నాయి. అవి క్రిమియాను ఆక్రమించుకున్న నేపథ్యంలో విధించినవి. ఇప్పుడు మరో దఫా ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షల బిల్లు చట్టసభల నుంచి దేశాధ్యక్షుడు ట్రంప్ బల్లమీదికి రాకముందే రష్యా తన వంతుగా స్పందించింది. 755 మంది అమెరికా దౌత్య సిబ్బందిని వెనక్కు పిలిపించుకోవాలని కోరింది. గతంలో అమెరికా 55 మంది రష్యన్లను తిప్పి పంపినందుకు ఇది ప్రతిచర్య. అమెరికా ఆంక్షలు విధించడం, దీనికి రష్యా దీటుగా స్పందిస్తూ ఉండటం- ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అయితే సంచలన వార్త అయ్యేది. ఏనుగులు కొట్లాడుకుంటే పచ్చగడ్డి మాదిరిగా తాము నలిగిపోతామనే భయం ప్రపంచ దేశాలకు ఉండేది. కానీ ఇప్పుడు ప్రపంచ దేశాలు తమాషా చూస్తున్నాయి! ఇప్పుడు పోరాటం సాగుతున్నది అమెరికా, రష్యా మధ్య కాదు. ఘనత వహించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, అమెరికా చట్టసభలకు మధ్య సాగుతున్నది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక కాకముందు నుంచే రష్యాతో తెరచాటు సంబంధాలు పెట్టుకున్నారని ప్రపంచమంతా కోడై కూస్తున్నది. తమ దేశ ఎన్నికలలో రష్యా తలదూర్చిందనేది అమెరికా చట్టసభల ఆగ్రహం. ట్రంప్ సొంత పార్టీకి చెందిన రిపబ్లికన్లు కూడా ఆయనకు అండగా నిలువ లేదు. ఉభయసభలు రష్యా, ఇరాన్, ఉత్తర కొరియాపై ఆంక్షలు విధించే బిల్లును ఆమోదించా యి. దేశాధ్యక్ష హోదాలో ట్రంప్ దీనిని వీటో చేయవచ్చు. కానీ ఆయన పరిస్థితి బాగా లేదు. ఇష్టం లేకున్నా తప్పనిసరై ఆంక్షల బిల్లుపై సంతకం పెట్టారు. ఆయన సంతకం పెట్టగానే అధ్యక్ష భవనం బిల్లును తప్పు పడుతూ ప్రకటన విడుదల చేసింది. బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమైనదని, ఇతర దేశాలతో వ్యవహరించే దేశాధ్యక్షుడి రాజ్యాంగాధికారాలకు కత్తెర వేస్తున్నదని విమర్శించింది. ట్రంప్ కూడా బిల్లు లోపభూయిష్టమైనదంటూ తన అయిష్టతను వ్యక్తం చేశారు. అమెరికా గతంలో ఇతర దేశాలపై ఆంక్షలు విధించడం ఇప్పటి పరిస్థితికి భిన్నంగా సాగింది. దేశాధ్యక్షుడు తనకున్న కార్యనిర్వాహక అధికారంలో భాగంగా ఆంక్షలు విధించడం వల్ల, అవసరమైతే వాటిని ఎత్తివేసే అధికారం ఆయనకు ఉండేది. కానీ ఇప్పుడు రష్యాపై ఆంక్షలను ఎత్తివేయాలని ట్రంప్ అనుకుంటే, ముందుగా చట్టసభల ఆమోదం పొందవలసి ఉంటుంది. ట్రంప్ రష్యాకు అనుకూలురు అనే అభిప్రాయం అమెరికాలో స్థిరపడిన నేపథ్యంలో చట్టసభలు అనుసరించిన విధానం ఆయనను అవమానించేదిగా ఉన్నది. ఆంక్షల గురించి స్పందిస్తూ ట్రంప్ అసమర్థ ఆటగాడు అని రష్యా ప్రధాని మెద్వెదెవ్ వ్యాఖ్యానించారు. అమెరికా చట్టసభలు చొరవ చూపి విధించి న ఈ ఆంక్షల ప్రకారం- రష్యాతో వ్యాపారం చేసే ఇతర దేశాల సంస్థలపై కూడా ఆంక్షలు ఉంటాయి. అయితే మిత్రదేశాలతో చర్చించి విధించాలనే ఒక నిబంధన మాత్రం కొంత వెసులుబాటు కలిగిస్తున్నది. ఒకప్పుడు అమెరికా ఆంక్షలు విధిస్తే కాదనే ధైర్యం ప్రపంచ దేశాలకు ఉండకపోయేది. కానీ ఇప్పుడు అమెరికా విధించిన తాజా ఆంక్షల పట్ల యూరోపియన్ దేశాలే ఖాతరు చేసేటట్టు లేవు. రష్యాకూ యూరప్ దేశాలకు మధ్య వాణిజ్య సంబంధాలు అల్లుకుపోయి ఉన్నాయి. రష్యా బాల్టి క్ సముద్రం మీదుగా జర్మనీకి సహజవాయువు పైప్‌లైన్‌ను నిర్మిస్తున్నది. ఈ పైప్‌లైన్ యూరప్ దేశా ల ఇంధన అవసరాలు తీర్చడంలో కీలకమైనది. అందువల్ల అమెరికా ఆంక్షలను జర్మనీ, ఇతర యూరప్ దేశాలు పట్టించుకోవడం లేదు. అమెరికా ఆంక్షలు ఇంధన రంగంలో రష్యాతో వాణి జ్యం నెరిపే ఈయూ కంపెనీలకు ఇబ్బందులు సృష్టిస్తాయని, తాము త్వరలో దీనిపై స్పందిస్తామని యూరోపియన్ కమిషన్ స్పష్టం చేసింది. ఫోర్బ్స్ పత్రికలో ఇటీవల ఓ వ్యాసకర్త అమెరికా బలం క్షీణిస్తున్నదని, పాశ్చాత్యా అనంతర ప్రపంచం ప్రారంభమైందని వివరించారు. అంతర్జాతీయ రాజకీయాలకు ఆసియా కేంద్రంగా మారుతున్నది. ట్రంప్‌కు దేశాధ్యక్ష పదవి చేపట్టిన తరువాత ఆ పదవికి ఉండే పరిమితులు తెలిసివచ్చినయి. నేను భారీ వ్యాపార సామ్రాజ్యం నిర్మించాను కనుకనే ప్రజలు నన్ను దేశాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఇతర దేశాలతో లాభదాయకమైన ఒప్పందాలు ఎట్లా కుదుర్చుకోవాలో నాకు తెలుసు అనేది ట్రంప్ వాదన. కానీ ట్రంప్ వైఖరికి ఆయన ఆస్థానంలోనే మద్దతు కరువైంది. అధికారంలోకి రాగానే అనేక మందిని పదవుల నుంచి తొలిగించారు. అనేకులు ఆయన వద్ద పనిచేయడానికి ఇష్టపడక పదవులు వదులు కున్నారు. ఇప్పుడు పరిస్థితి మరింత చేజారి, ట్రంప్ మాట చెల్లుబాటు కావడం లేదని ఆయన అనుచరులే ఒప్పు కుంటున్నారు. ట్రంప్ సౌదీ అరేబియాకు ఆయుధాలు అమ్మిన ఆనందంలో ఆ దేశం ఖతార్‌పై ఆంక్షలు విధిస్తే మద్దతు ఇచ్చారు.

#### కార్మిక, ప్రజావ్యతిరేక 279జీఓకి వ్యతిరేకంగా

## పారిశుధ్య కార్మికులు నోటికి నల్ల రిబ్బన్లతో నిరసన




విశాఖపట్నం : ప్రభుత్వం తెచ్చిన 279జీఓ వలన కార్మికుల ఉపాధికి నష్టం జరుగుతుందని, మున్సిపాలిటీల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లు లూటీ చేస్తారనీ, ఆ భారాలను యూజర్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలువేస్తారని, అందువలన జీఓ ను రద్దు చేయాలని సంవత్సన్నర కాలంగా రాష్ట్ర మున్సిపల్ జెఎసి నాయ కత్వంలో పోరాటం చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చటానికే పూనుకోవటం దుర్మార్గమని అందుకే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మూతికి నల్లరిబ్బన్లతో నిరసన తెలియ జేశామని జివియంసి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధానకార్యదర్శి పెతకంశెట్టి వెంకటరెడ్డి గారన్నారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ 279జీఓ వలన కార్మికుల ఉపాధికే నష్టం లేదన్న ప్రభుత్వం 2వ జోన్‌లో 930 కార్మికులుంటే టెండరులో 752 మందినే ఎందుకు చూపించారని, మిగిలిన కార్మికుల్ని ఏం చేయదలిచారని ప్రశ్నించారు. జివియంసి కాంట్రాక్టు వర్కర్సు యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు మాట్లాడుతూ బోగస్ టెండరు సొసైటీలు, కాంట్రాక్టర్ల దోపిడి లేకుండా పారిశుధ్య కార్మికులు సంతోషంగా పనిచేస్తున్నారని మహా విశాఖనగరాన్ని దేశంలోని 500నగరాల్లో 3వ ర్యాంకుకు తీసుకువచ్చారనీ మరలా దోపిడి కాంట్రాక్టు వ్యవస్థను తీసుకువచ్చి నగరాన్ని చెత్తమయం చేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వర్కింగు ప్రెసిడెంటు ముడే నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్వీసు చార్జీభారం లేకుండా ఎస్ఎల్ఎఫ్ ద్వారా జీతాలు చెల్లిస్తూ మధ్య దళారులు లేని జివియంసి విధానమే దేశానికి, రాష్ట్రానికి ఆదర్శమనీ మరియు జివియంసి మోడల్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలుచెయ్యాలని కోరారు. దళిత వ్యతిరేక జీఓ ను అమలుచేస్తే రాష్ట్రంలోని దళితులంతా తిరగబడతారని శిర వెంకటరమణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్.ఈశ్వరరావు, జె.ఆర్.నాయుడు, పి.అప్పలరాజు, రత్నం, విజయ నాయకత్వం వహించారు.


## విశాఖ ఉక్కు ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ సతీమణి శ్రీలత ఆకస్మిక మృతి



గాజువాక: ఎఐటియుసి జాతీయ ఉపాధ్య క్షులు, విశాఖ ఉక్కు కార్మికసంఘం (ఎ.ఐ.టి. యు.సి) ప్రధాన కార్యదర్శి డి. ఆదినారాయణ సతీ మణి శ్రీలత(50) శుక్రవారం ఆకస్మి కంగా మృతి చెందారు. ఆది నారాయణకు భార్య శ్రీలత ఇద్దరు పిల్లలు ఉన్నారు. అమ్మాయి ఢిల్లీలో సివిల్ లో శిక్షణ తీసుకుంటుంది. అబ్బాయి ఉద్యోగం చేస్తున్నారు. ఉక్కు నగరం సెక్టర్-9లో నివాసం ఉంటున్నారు. శ్రీలత మృతి పట్ల ఉక్కు నగరంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. శ్రీలత గృహిణి గానే కాకుండా బ్యాడ్మిం టన్ క్రీడాకారిణిగా మంచి గుర్తింపు ఉంది.

శ్రీలత నేతృ త్వంలో ఉక్కునగరంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలు జరి గాయి. సి.పి.ఐ జిల్లా నాయ కులు, వై.యస్.ఆర్.సి.పి గాజు వాక నియోజకవర్గం సమ న్వయ కర్త తిప్పల నాగిరెడ్డి, ఉక్కు కార్మిక సంఘం నేతలు శ్రీలత పార్థివ దేహాన్ని సందర్శించి సంతాపాన్ని ప్రకటిం చారు. శనివారం ఉక్కు స్మశాన వాటికలో శ్రీలత అంత్యక్రియలు జరగనున్నట్లు మృతిరాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

## సింహాద్రిపై అగ్నిప్రమాదం



సింహాచలం : సింహగిరిపై గంగధార కు వెళ్లే మార్గం, కేశ ఖండనశాల ఎదురుగా ఉన్న 4దుకాణాలు అగ్నిప్రమాదంలో కాలి బూడిద అయ్యాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదంపై అగ్నిమాపక, పోలీస్ లకు అక్కడ ఉన్నవారు సమాచారం అందించారు. ప్రమాదంలో సుమారుగా 4 లక్షల రూపాయిల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కానిష్టేబుల్ పై కత్తులతో గుర్తుతెలియని వ్యక్తులుదాడి

### పరిస్థితి విషమించడంతో అత్యుత్తమ వైద్యంకోసం విశాఖకు తరలింపు



కాశీబుగ : కాశీబుగ్గ డి ఎస్ పీ వివేకానంద చెప్పిన వివారాలు ప్రకారం కాశీబుగ్గ పోలీసుస్టేషన్ లో క్రైమ్ కానిష్టేబుల్ గా పనిచేస్తున్న రోణికేశ్వరావు నిన్న రోడ్డుపై ముగ్గురువ్యక్తులు బైకుతో గంజాయి తాగుతున్న సమయంలో కానిష్టేబుల్ రోణికేశ్వరావు కి చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయారు ఆ సమయంలో అక్కడ ఉన్న బైక్ ని కాశీబుగ్గ స్టేషన్ లో ఉంచారు ఈరోజు ఉదయము ఆ బైకు నాదే అంటూ సదరు కానిష్టేబుల్ కి ఒక వ్యక్తి అడగగా అది సీఐ దగ్గర ఉంది వెళ్ళండి అని ఆ కానిష్టేబుల్ చెప్పారు డ్యూటీలో ఉన్న కానిష్టేబుల్ అప్పయ్య దొర మార్గ్ గూండా వెళుతుండగా మాజీ ఎంపి దొరగారి ఇంట్లో ఒక పేషెంట్ ని కలవటానికి లోపలి కానిష్టేబుల్ వెళ్లగా గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు కత్తులతో ఆ కానిస్టబుల్ పై దాడిచేశారు. దాడిలో కానిష్టేబుల్ రోణికేశ్వరావు కి తలకి బలమైనాగాయం, చేతికి, శరీరం పైన వి పరీతమైన గాయాలతో, భయంతో కానిష్టేబుల్ రోడ్డుపైకి పరుగెత్తుకొనివొచ్చి సొమ్మసిల్లి పడిపోయాడు అక్కడ ఉన్న స్థానికులు ఇచ్చిన సమాచారమ్ తెలిపారని డి ఎస్ పీ తెలిపారు.

## సమకవి సమయం

### విరాట్పురుషుని విశ్వరూపం

వదనం - అగ్ని
నేత్రాలు - అంతరిక్షం
చక్షురింద్రీయం - సూర్యుడు
రెప్పలు - రాత్రింబవళ్లు
దవడలు - జలం
నాలుక - రసం
మాటలు - సకల వేదాలు
కోరలు - యముడు
దంతాలు - స్నేహకళలు (పుత్రాది)
నవ్వులు - మాయలు, ఉన్మాదం
కటాక్షాలు - అంతంలేని సృష్టులు
పెదవులు - సిగ్గు, లోభం
రొమ్ములు - ధర్మమార్గాలు
అధర్మ మార్గం - వెన్ను
పురుషాంగం - ప్రజాపతి
వృషణాలు - మిత్రావరుణులు
కడుపు- సముద్రాలు
ఎముకలు - కొండలు
నాడులు - నదులు
రోమాలు - చెట్లు
నిట్టూర్పులు - వాయువులు
అంతంలేని కాలం - ప్రాయం
కర్మలు - సంసారాలు
వెంట్రుకలు - మేఘాలు

... (సశేషం)...

...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : త్రయోదశి రా. 8.18
పూర్వాషాడ రా. 12.10 వ.ఉ. 8.11ల 9.57

శనివారం
05-08-2017

**మేషం** : ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. **వృషభం** : గృహోపకరణాలు, వాహనం అమర్చు కుంటారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందు తారు. **మిధునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి. **కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. **సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కా రానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందు లెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు. **కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనో ధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవ కాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదు ర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అను కూలిస్తాయి. **తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి. **వృశ్చికం:** ఉపాధ్యా యులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. **ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. **మకరం:** బంధువులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది. **కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. **మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభా వం అధికంగా ఉంటుంది. వాహనం నిదానంగా నడపటం క్షేమదాయకం.

## హనుమంతుని యొక్క జన్మ రహస్యం

### సంకీర్తన



భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాహలుడు, బుద్ధిశాలి, కపిశ్రేష్టుడు, సర్వశాస్త్ర పారంగతుడు, స్వామిభక్తి పరాయణుడు, రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం, రామాయణం, పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడివడి ఉంది శ్రీ హనుమాన్ యొక్క జన్మ రహస్యం హనుమాన్ జన్మ కథ, అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. హనుమంతుడు, అంజన అనే ఆడకోతి మరియు కేసరి అనే పురుషకోతి యొక్క కుమారునిగా జన్మించాడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించ బడింది. ఆమె బాల్యంలో, కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసు కుంటున్న కోతిని చూసి, ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా, చిన్నపిల్ల అయిన అంజన కోతిపైన పండ్లు విసిరింది. హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన కోతి రూపంలో ఉన్న ముని నిజరూపం పొంది, కోపంతో అంజనను, ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు కోతిగా మారమని శాపం ఇచ్చాడు. అంజన చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది మరియు ఆ ముని శాంతపడి ఆమె కోతి రూపంలో ఉన్నా, ఆమెను ఎవరైతే ఇష్టపడతారో మరియు శివుని అవతారమైన శిశువుకు ఆమె జన్మ ఇచ్చినప్పుడు ఆమె శాపం నుండి విడుదల అవుతుందని వరమిచ్చాడు.

శ్రీ హనుమాన్ యొక్క జన్మ రహస్యం అందువలన శాప విమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది మరియు ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన క్షణం నుండి, వెంటనే ఆమె కోతిరూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం 'కేసరి' అని, కోతులకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన కోతి ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్ఛానుసారం కోతి మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది.

అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన, ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివ ఆమె అభ్యర్థనను ఆమోదించాడు.

శ్రీ హనుమాన్ యొక్క జన్మ రహస్యం ఇంకో వైపు దశరధుడు, అయోధ్య రాజు సంతానం కోసం పుత్రకామేష్టి యజ్ఞం నిర్వర్తిస్తున్నాడు. తృప్తిచెందిన అగ్నిదేవుడు రాజుకు పవిత్రమైన పాయసం ఇచ్చాడు మరియు దైవాంశసంభూతులైన సంతానం కోసం ఆ పాయసాన్ని అతని భార్యలకు పంచిపెట్టమని చెప్పాడు. రాజు, అతని పెద్ద భార్య అయిన కౌసల్యకు ఒక భాగం ఇచ్చాడు. ఆ పవిత్ర పాయస భాగాన్ని ఒక గాలిపటం దూరంగా తీసుకెళ్ళింది. ఆ గాలిపటం ఆ పాయసభాగాన్ని (తీపి ఆహారము) అంజన తపస్య స్థలంలో పడవేసింది. మహాదేవుడు, అంజనా చేతుల్లో ఆ పాయసాన్ని ఉంచమని వాయు, గాలి దేవుడిని ఆజ్ఞాపించాడు. పాయసాన్ని చూసిన అంజన అది శివుని దీవేనలుగా భావించి సంతోషంగా ఆమె దానిని త్రాగింది. శ్రీ హనుమాన్ యొక్క జన్మ రహస్యం ఆమె కోతి ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది

మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని, కేసరినందను డని, వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమాన్ చాలా శక్తివంతమైనవాడు. అతను, తన తండ్రి అయిన కేసరి, తల్లి, అప్సర అంజన యొక్క శక్తి, వాయువేగం గలవాడు. హనుమాన్ జననం వలన అంజన శాపవిమోచనం పొందింది మరియు స్వర్గం తిరిగివెళ్ళింది.

శ్రీ హనుమాన్ యొక్క జన్మ రహస్యం హనుమాన్, ఏడుగురు చిరంజీవులలో ఒకడు మరియు శ్రీరాముడికి ప్రచండమైన భక్తుడు. అతను లంక రాజు, రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమాన్ కథ, మన జన్మ యొక్క రహస్యం, శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఇంకా తెరుచుకోని చీడిపల్లి పాఠశాల

కొయ్యూరు : మండలంలో బూదరాళ్ల శివారు చీడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంకా తెరుచుకోలేదు. భవన సదుపాయం, ఉపాధ్యాయుడిని కూడా ప్రభుత్వం నియమించింది. వేసవి సెలవుల అనంతరం పాఠశాల పున:ప్రారంభమై 50 రోజులు గడుస్తున్నా ఆకతాయిలుగా కొందరు ఆడుకుంటుండగా, మరి కొందరు వ్యవసాయ పనులకు వెళ్లటం, ఇంట్లో పిల్లలకు రక్షణగా ఉంటున్నారు. అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామస్థులు తెలిపారు. ఈ విషయమై ఎంఇఒ బోడంనాయుడు వద్ద ప్రస్తావించగా ఉపాధ్యాయుడికి అనారోగ్యం కారణంగా సెలవులో ఉన్నారని తెలిపారు. చీడిపల్లి అంగన్వాడీ కేంద్రం తీరు అలాగే ఉంది. గత ఏడాది అంగన్వాడీ కార్యకర్త తన ఉద్యోగానికి రాజీనామా చేయడంతో పోస్టు ఖాళీ అయింది.

చీడిపాలెం అంగన్వాడీ కేంద్రానికి సరఫరా అవుతున్న పౌష్టికాహారం కూడా ఆయా వి.బత్తమ్మకు కొయ్యూరులో అందజేస్తున్నారు. దీంతో ఆ సరుకులు గ్రామానికి చేరడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆయా కూడా సొంత పనుల్లో ఉంటున్నారని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

# మిరపలో తామర పురుగును నివారించాలి

## కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సత్తిబాబు

రావికమతం : మిరపలో తామర పురుగు బెడద అధికంగా ఉందని, దీన్ని సకాలంలో నివారించకుంటే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కృషివిజ్ఞాన కేంద్రం(కొండెంపూడి) ఉద్యానవనశాస్త్రవేత్త ఎన్.సత్తిబాబు తెలిపారు. మండలంలోని మర్రివలసలో మిరప పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంటను తామరపురుగు ఆశించినట్టు గుర్తించారు. ఈ పురుగు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చేస్తుందన్నారు. దీనివల్ల ఆకులు పైకి ముడుచుకొని పడవ ఆకారంలో కనిపిస్తాయన్నరు. ఈ పురుగు తీవ్రత ఎక్కువగా ఉంటే ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారిపోతాయన్నారు. ఈ పురుగు నివారణకు ఎస్పేట్ పొడి మందును ఒక లీటరు నీటిలో 1.5గ్రాముల గానీ, ఫిప్రోనిల్ 2 మిల్లీమీటర్ల మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏడు రోజుల వ్యవధిలో రెండవ దఫాలు పిచికారీ చేయడం ద్వారా పురుగును నివారించ వచ్చన్నారు. ముఖ్యంగా ఇమిడాక్లోఫ్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేసుకుంటే మిరపను చీడపీడలు ఆశింవన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కారానికి సంప్రదించండి

నర్సీపట్నం : స్థానిక విద్యుత్ డివిజన్‌లో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని ఈపిఇపిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ వైఎల్.ప్రతాప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం టౌన్ పరిధిలో విద్యుత్ సమస్యలకు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ పి.నాగేశ్వరరావు (9440812547)ను, నర్సీపట్నం రూరల్ సెక్షన్ పరిధిలోని సమస్యలకు అసిస్టెంట్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు(9440817648)ను, ఇతర సమస్యలకు సహాయ డివిజనల్ ఇంజనీర్ వి.సత్యనారాయణ(9440812509)ను, డివిజనల్ ఇంజనీర్ వైఎల్.ప్రతాప్ కుమార్ (9491049790)ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# పాఠశాలను అభివృద్ధి చేయండి

యలమంచిలి రూరల్ : శతశాతం ఉత్తీర్ణత సాధించి అన్ని రంగాల్లోనూ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీనివాస్ కోరారు. 13వ వార్డు కొత్తపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన అప్పారావును ఆయన కలిసి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. మండలంలోని అత్యధిక శాతం విద్యార్థులున్న ఈ పాఠశాల ఏటా శతశాతం ఉత్తీర్ణత సాధిస్తూ వస్తుందని, ఇదే స్ఫూర్తితో ముందుకుపోవాలని సూచించారు. స్కూల్ అభివృద్ధికి నేతలెప్పుడూ ముందుంటారని, ఉపాధ్యాయులు సక్రమంగా పని చేయాలన్నారు.

# అర్హులైన లబ్ధిదారులను సబ్సిడి రుణాలకు ఎంపిక చేయాలి

## బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళీ



నర్సీపట్నం : అర్హులైన లబ్ధిదారులను సబ్సిడి రుణాలకు ఎంపిక చేయాలని బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళీ కోరారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం ఏడిబి మెయిన్ బ్రాంచ్‌లో నాలుగు మండలాలకు సంబంధించిన బ్యాంకర్లు, ఎంపిడిఒలు, స్వయం సహాయక సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. కేవలం సబ్సిడి కోసమే రుణాలు కావాలంటూ వచ్చిన లబ్ధిదారులకు ఇంటర్వ్యూ సమయం ఎన్నిక చేయవద్దని బ్యాంకు అధికార్లను మురళీ కోరారు. గురువారం విశాఖపట్నంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్‌తో జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. దళారులు, రాజకీయనాయకుల ప్రమేయం పై బ్యాంకు అధికారులు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. ఇకపై జిల్లా కలెక్టరే స్వయంగా పర్యవేక్షణ చేస్తారన్నారు. రికవరీ విషయంలో ఎస్సీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించి సిబ్బంది గ్రామాల వెంబడి వెళతారన్నారు. దీంతో పాటు ఐకెపి, ఎస్సీ కార్పొరేషన్ ఫెసిలిటేటర్స్ కూడా ఉంటారన్నారు. ఇంటర్వ్యూ తేదీలను ఖరారు చేసి బ్యాంకు అధికారుల సమక్షంలోనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ డి.శరత్ బాబు, ఏడిబి మేనేజర్ మహ్మద్ మమబూబ్ అహ్మద్‌తో పాటు నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిడిఒ రమణబాబు, గొలుగొండ, ఎంపిడిఒ సువర్ణరాజు, కొయ్యూరు ఎంపిడిఒ ఇమ్మానుయేలు, ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఎలిస్సా, గురునాధరావు, రోలుగుంట మండలానికి సంబందించిన బ్యాంకు అధికారులు, మండల పరిషత్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ శ్రీను, మూడు మండలాల ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

# తల్లి పాలయొక్క విశిష్టత - అపోహలు

విశాఖపట్నం: మైక్యూర్ ఉమెన్ & చైల్డ్ ఆసుపత్రి వారు ప్రపంచ తల్లి పాల వారోత్సవం ఆగస్టు '1-7' సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డా.బి.సౌధామిని తల్లి పాల యొక్క విశిష్టత మరియు పలఉ నామంలో ఉన్నటువంటి అపోహలు గూర్చి మైక్యూర్ ఆసుపత్రికి వచ్చిన రోగులు, మాతృమూర్తులకు స్పష్టంగా వివరించి అవగాహన ఏర్పరిచారు. ప్రసవం అయిన వెంటనే వచ్చు పసుపుపచ్చటి, చిక్కటి పాలు అనగా కొలోస్ట్రాల్, ముర్రుపాలు అప్పుడే పుట్టిన శిశువుకు రోగ నిరోధకశక్తిని పెంపొందించుటకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డా.ఎం.రాధిక, సి.హెచ్.విద్యారామ, నవజాతి శిశువు స్పెషలిస్టు డా.సాయి సునీల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



గైనకాలజిస్ట్ డా.బి.సౌధామిని

# నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అప్పలనాయుడు నియామకం

## - మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తా - అడిగర్ల అప్పలనాయుడు

నర్సీపట్నం : నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అడిగర్ల అప్పలనాయుడు నియమితులయ్యారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా ఉన్న అప్పలనాయుడుని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు విలేకరులతో మాట్లాడారు. మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గొలుగొండకు ఈ దఫా కేటాయించం చాలా ఆనందంగా ఉంది. పార్టీలోని కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రోడ్లు, భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎప్పుడూ చెబుతూ ఉంటారన్నారు. దానికి నిదర్శనమే తనను నియమించడమన్నారు. 1984 నుంచి టీడీపీలో ఉన్నానని, రెండు దఫాలు చోద్యం సొసైటీ అధ్యక్షుడుగా, ఎంపిపిగాను, పార్టీ అధ్యక్షుడిగా పని చేశానని చెప్పారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తులుగిడ్డంగుల్లో భద్రపరిచేందుకు సౌకర్యం కల్పిస్తా మన్నారు. గిడ్డంగుల్లో భద్రపరిచే సరు కులు విలువకు 70శాతం రుణాలు ఆరు నెలల పాటు వడ్డీ లేకుండా మంజూరుకు కృషి చేస్తామన్నారు. రైతుబజారు రైతులకు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కూరగాయలు భద్రపరుచుకునే విధంగా షాపులు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మార్కెట్ కమిటీ పరిధిలోని పొలాలకు వెళ్లే రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు

# 'ఉచిత వైద్య శిబిరం'

తాడికొండ : మండల కేంద్రమైన తాడికొండలోని శ్రీ గిరీశ్వరాలయంలో తాడికొండ భవానిపీఠ ఆధ్వర్యంలో 6వ తేది ఆదివారం "ఉచిత వైద్య శిభిరం" సీజనల్ వ్యాధులపై అవగాహనా కార్యక్రమంలో జరుగునని పీఠ ప్రచార కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొను వైద్య బృందం డా॥ఏ.రమేష్‌బాబు,డా॥ శివ కామేశ్వరరావు,డా॥ శ్రీనునాయక్,డా॥ ప్రకాష్ పాల్గొంటారని ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

## నేడు చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ

లక్కవరపుకోట: శృంగవరపుకోట నియోజికవర్గంలోని 5 మండల్లాకు చెందిన 59 మందికి చంద్రన్నభీమా చెక్కులను శనివారం లక్కవరపుకోటలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ద్వారా పంపిణీ చేస్తామని ఎపిఎమ్ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఉదయం 9గంటలకు ఆయా మండలల్లో ఎపిఎమ్‌లు బాధితులలో హజరుకావాలని కోరారు.

## ఒక్కరిపై డ్రంక్ ఎండ్ డ్రైవ్ కేసు నమోదం

లక్కవరపుకోట: మద్యం తాగి వహనం నడుపుతున్న వ్యక్తిని గురువారం పట్టుకొని డ్రంక్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సీ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించితే చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులపై నిఘా పెంచుమన్నారు.

# జగన్ పిచ్చెక్కి మాట్లాడుతున్నారు

లక్కవరపుకోట: ప్రతిపక్షనేత జగన్ మోహన్ రెడ్డి అధికార దాహంతో పిచ్చెక్కి మాట్లాడుతున్నాడని శృంగవరపుకోట శాసన సభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. శుక్రవారం ఎల్.కోట తన నివాసంలో విలేకర్లుతో మాట్లాడుతూ జగన్ నంద్యాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి వ్యక్తిని నడిరోడ్డుపై కాల్చాలంటూ అనడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇలాంటి వ్యక్తినా ఎన్నుకోవడం దురదృష్టకరం అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీని, ప్రజలు చీకొట్టాలని అన్నారు. రాజకీయాలు హుందాగా చేయాలని కాని వీధి రౌడిల్లా మాట్లాడం దురదృష్టకారం అన్నారు. పొరపాటున ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో అధికారంలోకి వస్తే ప్రజలు పరిస్థితి ఎలా ఉంటుందా ఆందోళన వ్యక్తం చేసారు.

అవినీతి సామ్రాట్ అయిన నీవు వేదాలు వల్లించనట్లు వున్నాయని అన్నారు. తక్షణమే ఇలాంటి వ్యక్తిని రాజకీ యాలకు శరణగీతం పాడాలని కోరారు.

ఈ సమావేశంలో జడ్పిటిసీ కరిడ్ల ఈశ్వరరావు నాయకులు రాయవరపు చంద్రశేఖర్, తూర్పాటి వెంకటరావు తదితరులు వున్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు : ఉపాధి కల్పన, శిక్షణ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో 2017-18 విద్యా సంవత్సరానికి మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రభుత్వ ఐటీఐ బాలికల కళాశాల జిల్లా కన్వీనర్ నాయకల్ సోలోమెను ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు చేరదల్చిన కళాశాలలో పూర్తిచేసిన ధరఖాస్తులను ఈనెల 15లోపు అందజేయాలని, ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 17న, ప్రైవేట్ కళాశాలలో దరఖాస్తులు చేసుకున్న వారికి 18న మంత్రణం నిర్వహిస్తామన్నారు. ఒరిజినల్ ధ్రువపత్రాలతో కేంద్రాలకు హాజరుకావాలన్నారు.

# కానిస్టేబుళ్ళ శిక్షణ నిమిత్తం నేడు హాజరుకావాలి



విజయనగరం: స్థానిక జిల్లా పోలీసుశాఖలో కానిస్టేబుళ్ళగా పనిచేసేందుకు ఎంపికైన అభ్యర్థులందరికి ఈ నెల 7 నుండి శిక్షణ ప్రారంభం కానున్నట్లుగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుండి ఆర్మ్‌డ్ రిజర్వు, సివిల్ విభాగాలకు ఎంపికైన మహిళ, పురుష అభ్యర్థులు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం వద్ద శనివారంనాడు హాజరు కావా లన్నారు. హాజరైన అభ్యర్థులందరికి కిట్‌బాక్సులు అంద జేసి, తదుపరి శిక్షణ నిమిత్తం శిక్షణా కేంద్రా లకు పంపించ నున్నట్లుగా ఆయన తెలిపారు.

ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబులు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు బేసిక్ శిక్షణ ఎపిఎస్పీ 3వ బెటాలియన్, కాకినాడలోను, సివిల్ విభాగంకు ఎంపికైన అభ్యర్థు లకు బేసిక్ శిక్షణ పిటిసి, ఒంగోల ులోను ఇవ్వడం జరుగుతుంద న్నారు.

ఈ శిక్షణ ఈ నెల 7 నుండి ప్రారంభం కానున్నట్లుగా ఆయన తెలిపారు. కావున, అభ్యర్థులు అందరూ శిక్షణ నిమిత్తం ఆయా ప్రాంతాలకు వెళ్ళేందుకు సిద్ధపడి, లగేజ్‌తో పాటు 3 కలర్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోస్ సహా జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 8 గం॥లకు హాజరు కావాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే "మీతో మీఎస్పీ"



విజయనగరం: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకుగాను "మీతో మీఎస్పీ" కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి. పాలరాజు శుక్రవారం ఉదయం 11గం॥ ల నుండి 12 గం॥ల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వయంగా జిల్లా ఎస్పీ నాలుగు ఫిర్యాదులను స్వీకరించి, బాధితుల సమస్యలను ఫోనులో అడిగి తెలుసుకున్నారు. సమస్యలను విన్న ఎస్పీ, వాటిని పరిష్కరించేందుకుగాను వెంటనే చర్యలు కూడా చేపట్టారు. ఫిర్యాదుల్లో కొన్ని ముఖ్యమైనవి. స్థానిక పట్టణంకు చెందిన ఒక వ్యక్తి ఎస్పీగార్కి ఫోను చేస్తూ, తన ఇంటి ఆవరణంకు సమీపంలో ఉన్న ఒక వ్యక్తి రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటారు సైకిలును స్టార్ట్ చేసి, తమ కుటుంబానికి చుట్టు ప్రక్కలవాళ్ళకు ఎక్కువగా శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తున్నారన్నారు. అదే విధంగా పట్టణంలో కొంత మంది మెకానిక్స్ రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలను మోడిపై చేసి, శబ్ద కాలుష్యానికి కారకులవుతున్నారని, ఆయా వాహనాలను సీజ్ చేసి, విచారించాలని ఎస్పీని కోరారు.

ఈ ఫిర్యాదుపై స్పందిం చిన ఎస్పీ ట్రాఫిక్ పోలీసులను విచారణకు ఆదేశించారు. పార్వతీపురం పట్టణంకు చెందిన నేరెవెల్లి పార్వతీ అనే వ్యక్తి ఎస్పీ గార్కి ఫోను చేస్తూ, తమ లారీని గుర్తు తెలియని దొంగలు కొన్ని రోజుల క్రితం దొంగిలించుకొని పోయినారని, చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ పార్వతీపురం పట్టణ పోలీసులను విచారణ చేపట్టాల్సిందిగా ఆదేశించారు.



# వచ్చే ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రి అయితే ఇచ్చిన హామీలను నెరవేరుస్తారు

## ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: తమ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహనరెడ్డి ప్రకటించడం ఆర్యవైశ్యులందరూ స్వాగతిస్తున్నారని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శుక్రవారం నంద్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్యవైశ్యుల పట్ల సానుకూలంగా ఉంటారని భావించామని, ప్రభుత్వం పట్టించుకోలేదని, నంద్యాల ప్రచార సభలో జగన్‌మోహనరెడ్డి వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే కట్టుబడే వ్యక్తిని, ఇచ్చిన హామీని నెరవేర్చే వ్యక్తి 2019 ఎన్నికలలో పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన వెంటనే జగన్‌మోహన్ రెడ్డి తప్పక హామీని నెరవేరుస్తారన్నారు. గతంలో వైఎస్సార్ పార్టీనాయకులు వైశ్య కార్పోరేషన్ ఆవశ్యగత గూర్చి చెప్పడం జరిగిందని దీనితో జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. రాజ్యసభ సభ్యుడు టి.జె. వెంకటేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పోరేషన్ ఏర్పాటు పట్ల సానుకూలంగా ఉన్నారని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్ సిపి జాతీయ పీనరిలో తమ పార్టీ అధికారంలోకి వస్తే దశల వారీగా మద్యపానాన్ని నిషేధిస్తానని జగన్ ప్రకటించడంతో వెనువెంటనే చంద్రబాబు బెల్టుషాపులను రద్దు చేస్తానని చెప్పడం చూస్తూ ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి నోటి నుంచి ప్రకటన వెలువడిన వెంటనే చంద్రబాబు తాను చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చంద్రబాబు కుటిలయత్నాలు చేస్తున్నారని 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తీర్చవలసని బాధ్యత చంద్రబాబు మీద ఉన్నా, 2019 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు, పార్టీ నాయకులు పిఎసి మెంబర్ గుబ్బా చంద్రశేఖర్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, నెల్లూరు డిప్యూటీ మేయర్ ద్వారకానాథ్, పిడుగురాళ్ళ వైఎస్సార్ సి.పి.నాయకులు రేపల్లె శ్రీనివాస్ ఆర్యవైశ్య నాయకులు, శ్రీధర్, నెరవీటి సత్యనారాయణ, మేదా లక్ష్మయ్య, తిరువీధి శ్రీనివాస్, కటకాన భరత్‌కుమార్, సుధీర్ పాల్గొన్నారు.

# చిగుళ్ల వ్యాధి.. లక్షణాలు.. చికిత్స

మన దేశంలోని చాలామంది లో చిగుళ్ల జబ్బులతో బాధపడే వారు ఎక్కువ. ఈ చిగుళ్ల వ్యా ధులు ముదిరిపోయి, సమస్య పంటి ఎముక వరకూ వ్యాపిస్తే గానీ సాధారణంగా నొప్పి ఉండదు. అందుకే చిగుళ్ల వ్యాధులను గుర్తించడం అంత తేలిగ్గా సాధ్యంకాదు. అవగాహన కూడా తక్కువే. కొన్ని ప్రాథమిక లక్షణాలు ఉన్నప్పుడు చిగుళ్ల వ్యాధి ఉన్నట్లు గుర్తించి దాన్ని సరిచేసుకోవాలి. చిగు ళ్ల వ్యాధిలో రెండు దశలు ఉంటాయి అవి.

**జింజివైటిస్:**

ఈ దశలో చిగుళ్ల జబ్బు తీవ్రత అంతగా ఉండదు. చిగుళ్లు ఎర్రగా వాచి ఉంటాయి. ముట్టుకుంటే జివ్వుమంటాయి. బ్రష్ చేసు కున్నప్పుడు రక్తస్రావం కావచ్చు. అయితే మన దేశంలో సాధారణంగా ఏదో కారణంవల్లగానీ, బ్రష్ చేసుకునే సమయంలో ప్రతి ఐదుగురిల ముగ్గురికి రక్తస్రావం ఉంటుంది. పైగా జింజి వైటిస్‌ల నొప్పి ఉండదు. ఈ కారణాలవల్ల చాలా సందర్భాల్లో ఏళ్ల తరబడి ఈ వ్యాధిని గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అందువల్ల సాధారణంగా దంతవైద్యులను కలిసినప్పుడు ఈ వ్యాధి బయటపడుతుంది.

**పెరియోడాంటైటిస్:**

ఈ దశలో ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువగా ఉండి చిగుళ్లలో పుండ్లు ఏర్పడటం, దంతాలు దూరంగా జరిగిపోవడం, దంతాల మధ్య సందులు పెరగడం జరుగుతాయి. దీంతో శాశ్వత దంతాలు వదులుకావడం, ఊడిపో వడం కూడా జరుగవచ్చు. దంతం ఎముక వరకు వ్యాధి పాకడం వల్ల జింజివైటిస్ అన్న చిన్న సమస్య పెరియోడాంటైటిస్ దశకు చేరుకుంటుంది. కొద్దిపాటి ముందుజాగ్రత్త లతో జింజివైటిస్ దశ, పెరియోడాంటైటిస్ దశలోకి మారకుండా నివారించవచ్చు.

**వ్యాధిని గుర్తించడం (డయాగ్నోజ్) ఇలా:**

**నోటి దుర్వాసన..**

నోటి దుర్వాసన సమస్యను వైద్య పరిభాషల హెలిటోసిస్ అంటారు. దాదాపు 80 శాతానికిపైగా చిగుళ్ల వ్యాధి వల్లనే నటి దుర్వాసన వస్తుంటుంది. కేవలం 20శాతం మందిలో మాత్రమే ఇది అసిడిటీ, సైనసైటిస్, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌వల్ల కావచ్చు. ఇది ఒక సాంఘిక సమస్య. సాధారణంగా దీనివల్ల కుటుంబ సభ్యులే ఎక్కువగా ఇబ్బందిపడ తారు. ఈ సమస్య కనిపించినప్పుడు చిగుళ్ల వ్యాధి ఉందేమనని అనుమానించి తప్పని సరిగా దంతవైద్యులను సంప్రదించాలి. పళ్లు వదులుకావడం అన్న బాహ్యా లక్షణంతో, ఒక్కోసారి పళ్లు ఊడిపోవడంతో, ఎక్స్‌రే పరీక్షతో చిగుళ్లపై తీవ్రత ఏ మేరకు ఉందో గుర్తించవచ్చు.

**లక్షణాలు:**

సాధారణంగా చిగుళ్ల వ్యాధులను ఈ కింది లక్షణాలతో గుర్తించవచ్చు.

బ్రష్ చేసినప్పుడు, ఏదైనా గట్టి వస్తువును కొరికినప్పుడు చిగుళ్ల నంచి రక్తం కారడం. నోటిలో ఎక్కువగా లాలాజలం ఊరుతున్నట్లు అనిపించడం. చిగుళ్లు క్రమంగా తగ్గిపోతున్న ట్లుగా అనిపిస్తూ, అద్దంలో చూసుకున్నప్పుడు క్రమంగా దంతాలపై నుంచి చిగురు కిందికి దిగుతున్నట్లుగా అనిపిస్తుంది. చిగుళ్లపై బుడిపెల్లా వచ్చి, అక్కడ చీము పట్టడం. నోటి దుర్వాసన వస్తుండటం.

పళ్లమధ్య సందులు రావడం, దాంతో పంటి మధ్య దూరం పెరిగి తిన్న ఆహార పదార్థాలు అక్కడ ఇరుక్కుపోవడం, అందుకే తిన్న తర్వా తప్రతిసారీ పళ్ల మధ్య సందుల్లో ఆహార పదార్థాలు చేరుతున్నాయనే అంశాన్ని గుర్తిస్తే తప్పనిసరిగా దంతవైత్యులతో పరీక్షలు చేయించుకోవడం అవసరం.

**చికిత్సలు:**

**క్యూరటాజ్...** చిగుళ్ల వ్యాధి జింజివైటిస్ అన్న ప్రాథమిక దశలో ఉంటే క్యూరటాజ్ అనే చికిత్స అవసరమవుతుంది.

**ఫ్లాప్ చికిత్స...**

చిగుళ్ల వ్యాధి జింజివైటిస్ అనే దశను దాటి పెరియోడాంటైటిస్ అనే దశకు చేరితే దానికి ఫ్లాప్ చికిత్స అవసరమవుతుంది.

**బోన్ గ్రాఫ్టింగ్...**

చిగుళ్ల వ్యాధి వల్ల పంటి ఎముక బలహీనమైపోతే దాన్ని దృఢపరచడానికి బ్రోన్ గ్రాఫ్టింగ్ అనే చికిత్స చేయాల్సి ఉంటుంది.

**నివారణ ఇలా...**

ఈ సమస్యలన్నింటినీ నివారించడానికి రోజు రెండుసార్లు ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్టుతో బ్రష్ చేసుకోవాలి. పళ్ల మధ్యలో బ్రష్ చేరలేని చోట ఉండే పాచిని తొలగించడానికి ఫ్లాసింగ్ (దారం వంటి దానితో పళ్ల మధ్యన ఉండే ప్రాంతంలో శుభ్ర చేయడం) చేసుకోవాలి. చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు, పిండిపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితంగా తీసుకోవాలి.

నోటికి అతుక్కుపోయే ఆహారాలు, శ్నాక్స్‌ను తక్కువగా తీసుకోవాలి. తందాలకు బలం చేకూర్చే సమతుల పోషకాహారం తీసుకోవాలి. సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులను వాడే అలవాటును పూర్తిగా మానేయాలి. పళ్లను శుభ్రం చేయడం అన్నది కేవలం బ్రషింగ్‌వల్ల మాత్రమే సాధ్యంకాదు. అందుకే రోజూ రెండు సార్లు బ్రష్ చేసినప్పటికి, రోజుకు కనీసం ఒకసారి మౌత్‌వాష్‌తో శు భ్రం చేసుకుంటే నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదల అదుపులో ఉంటుంది. టూత్‌బ్రష్ అన్నది మెకానికల్ క్లీనింగ్‌కు ఉపయోగపడితే, మౌత్‌వాష్ అన్నది కెమికల్ క్లీనింగ్‌కు ఉపయోగపడుతుంది.

డెంటిస్ట్ సూచించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి ఆర్నెల్లకు ఓసారి ఇంటిలోని కుటుంబ సభ్యులంతా స్కేలింగ్ ప్రక్రియ ద్వారా శు భ్రం చేయించుకోవడం అవసరం. దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు (సైడ్‌ఎఫెక్ట్స్) ఉండవు. పళ్లు అరిగిపోతాయన్నది, దంతాలు వదులైపోతాయ న్నది, పళ్ల మధ్య సందులు వస్తాయన్నది కేవలం అపోహ మాత్రమే.

**గుర్తుంచుకోవాల్సిన అంశం:**


చిగుళ్ల వ్యాధులు వచ్చినవారిని పరిశీలిస్తే చాలామట్టుకు కుటుంబ సభ్యులలో వంశపారంపర్యంగా ఈ వ్యాధి కనిపించే అవకాశాలు ఎక్కువ. కాబట్టి పళ్లు వదులై పడిపోయిన కుటుంబ చరిత్ర (ఫ్యామిలీ హిస్టరీ) ఉన్నవారు తప్పనిసరిగా దంతవైద్యు డిని సంప్రదించాలి. అంతేకాదు.. చిన్న వయ సులోనే ఎవరికైనా పళ్లు ఊడిపోతే వారి పిల్లలు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

**జాగ్రత్తలు:**

ఐదేళ్లుగా ఎప్పుడూ దంతవైద్యుడిని కలిసి ఏ రకమైన దంత వైద్య చికిత్సను తీసుకోని వారిలో చిగుళ్ల వ్యాధులు ఉండే అవకాశం చాలా ఎక్కువ. కాబట్టి మీరు ఈకోవలోకి వచ్చేవారైతే తప్పనిసరిగా దంతవైద్యుడిని కలవాలి. కేవలం దంత సంబంధమైన సమస్యలు వచ్చినప్పుడే కాకుండా ప్రతి ఆర్నెల్లకు ఓ మారు విధిగా దంతవైద్యుడితో పళ్ల పరీక్షలు చేయించుకోవాలి. ఇంట్లోని కుటుంబ సభ్యులంతా ఈ నియమాన్ని తప్పనిసరిగా పాటించాలి.

**బ్రషింగ్‌లో జాగ్రత్తలు:**

బ్రష్ చేసుకునేందుకు మృదువైన బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌నే వాడండి. కిందివరసలో చిగుళ్లూ, పళ్లూ కలిసే చోటు వరకు నిలువుగా బ్రష్ చేసుకోండి. చాలా మృదువుగా బ్రష్ చేసుకోండి. రఫ్‌గా బ్రష్ చేసుకుంటే అది మీ చిగుళ్లకు హాని చేకూర్చవచ్చు. అలాంటప్పుడు అవి త్వరగా వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది. చేత్తో చిగుళ్లపై మృదువుగా మసాజ్ చేసినట్లు రుద్దితే దంతాల ఆరోగ్యం మెరుగుపుడుతుంది.




# ఆయన నా గాడ్ ఫాదర్...



ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న సాయిపల్లవి ఇప్పుడు టాలీవుడ్ హాట్ కేక్ అనటం లో సందేహం లేదు. ఈ ఒక్క సినిమాతో ఓవర్నైట్ స్టార్ అయిపోయింది ఈ పింపుల్స్ పిల్ల. బాహుబలి 2 సినిమా తొలిరోజు కలెక్షన్లు ప్రపంచవ్యాప్తంగా 125 కోట్లు అయితే తెలుగు రాష్ట్రాల్లో 40 కోట్లకు పైగా వసూలు చేసింది. కాని ఫిదా సినిమా తొలి మూడు రోజుల కలెక్షన్లు మన దేశంలోనూ, యుఎస్‌లోనూ కలిపి 25 కోట్లు దాటింది. కానీ ఒక చిన్న సినిమా... కేవలం కథను నమ్ముకుని తీసిన లోబడ్జెట్ సినిమా మూడు రోజుల్లో 25 కోట్లు సాధించడం అంటే ఇది బాహుబలికి ఏమాత్రం తీసిపోదని విశ్లేషకులు అంటున్నారు. ఎంతలా అంటే మూడు రోజుల్లో ఫిదా సినిమా నిర్మాణ ఖర్చులు (15 కోట్లు) వచ్చేయడమే కాదు. పది కోట్లకు పైగా లాభాల బాట పట్టటం టాలివుడ్ ప్రముఖులకు షాక్ తెప్పిస్తోంది. ఈ విజయం లో హీరో వరుణ్ తేజ్ కంటే సాయి పల్లవి కే ఎక్కువమార్కులు పడ్డాయి. హీరో వరుణ్ తేజ్ కెరీల్లోనే అత్యధిక కలెక్షన్లు వచ్చిన సినిమా కూడా ఫిదాయే.

తెలంగాణ పిల్లగా సాయిపల్లవి నటన ప్రేక్షకుల్లోనూ, సినీ విమర్శకుల్లోనూ అదుతోన్ని స ృష్టించింది. కేవలం ఆమెను చూడటానికే ప్రేక్షకులు మళ్లీ మళ్లీ సినిమా థియేటర్లకు వస్తున్నారంటే సామాన్యమైన విషయం కాదు. సినిమాకు ప్రాణం పోసింది సాయిపల్లవి నటనే అని చెప్పవచ్చు. నిర్మాతలంతా తనవెంట పడుతూంటే సాయిపల్లవి మాత్రం శ్రీవెంకటేశ్వరా క్రియేషన్స్ బ్యానర్ లో వరుసగా మూడు సినిమాల్లో పని చేసేందుకు సిగ్నల్ ఇచ్చేసిందట. దీనిపై ఆమెను ప్రశ్నించడంతో... తనకు దిల్ రాజు గాడ్ ఫాదర్ అని చెప్పింది.

# దీపిక పదుకోన్ నగ్నంగా ఫోజులివ్వలేదు



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకోన్ తరచూ ఏదో ఒక మేగజైన్ కోసం హాట్ హాట్‌గా ఫోజులు ఇవ్వడం సాధారణమైన విషయమే. అయితే ఇటీవల మార్గిమ్ అనే మేగజైన్ కోసం దీపిక పదుకోన్ నగ్నంగా ఫోజులు ఇచ్చినట్లు ఉన్న ఓ ఫిక్ ఇంటర్నెట్లో వైరల్ అయింది. నగ్నంగా ఉన్న ఒక నల్లజాతీయుడితో కలిసి దీపిక న్యూడ్ ఫోజు ఇచ్చినట్లు ఉన్న ఈ పిక్ చూసి అంతా షాకయ్యారు. హాలీవుడ్లో అవకాశాలు వస్తే మాత్రం... మరీ ఇంత బరితెగింపు అవసరమా? అంటూ కొందరు తిట్టిపోశారు. అయితే అలా తిట్టిపోసిన వారంతా అసలు విషయం తెలిసి నాలిక్కరుచుకున్నారు. దీపిక పదుకోన్ నగ్నంగా ఫోజులు ఇచ్చినట్లు ఉన్న ఆ పిక్ రియల్ కాదని..... దీపిక ఫేస్‌తో మారారేగ్ చేసి ఈ న్యూడ్ పిక్ క్రియేట్ చేశారని నిపుణులు తేల్చేశారు.

# తగ్గుతున్న టమాట ధరలు..

మదనపల్లె : గతకొద్ది రోజులుగా భగ్గుమన్న టమాట రేటు తగ్గుముఖం పట్టింది. ధరలు తగ్గుతుండడంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తుండగా రైతులు ఆందోళన చెందుతున్నారు. 15 రోజుల క్రితం కిలో ధర రూ.83 పలికిన మొదటి రకం టమాట. ప్రస్తుతం రూ.44కు పడిపోయింది. చిత్తూరుజిల్లా మదనపల్లె డివిజన్‌లోని తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు, బి.కొత్తకోట, మదనపల్లె, నిమ్మనపల్లి, రామసముద్రం తదితర మండలాలతోపాటు కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి, చిలగట్ట, రాయల్‌పాడు, శ్రీనివాసపురం, లక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో టమాట పంటను అధికంగా సాగుచేశారు.

ప్రస్తుతం దిగుబడి వస్తుండడంతో కాయలను మదనపల్లె మార్కెట్‌కు తరలిస్తున్నారు. మార్కెట్‌కు రోజూ 500 టన్నుల కాయలు వస్తున్నాయి. కాయల దిగుబడి పెరగడం, ఎగుమతులు తగ్గడంతో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఆరుగాలం శ్రమించి, రాత్రనక, పగలనక కష్టపడి పండించిన పంటకు ధరలు



తగ్గుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. మొదటి రకం కాయలు రూ.4045 మధ్య పలుకుతుండగా రెండో రకం రూ.30 నుంచి రూ.35, మూడో రకం రూ.20 నుంచి రూ.25 మధ్య పలుకుతున్నాయి.

# ఆ ఐటీ దాడుల వెనుక సీఎం ఉన్నారు!

## మంత్రి శివకుమార్ తల్లి ఆరోపణ



బెంగళూరు: నా కొడుకు ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు చేయడం వెనుక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హస్తం ఉంది అని కర్ణాటక మంత్రి డీకే శివకుమార్ తల్లి ఆరోపించారు. రెండు రోజులుగా మంత్రి శివకుమార్ ఆస్తులు, వ్యాపారసంస్థలు, స్నేహితులు, బంధువుల ఇళ్లపై దాడులు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తల్లి గౌరమ్మ మీడియాతో మాట్లాడారు.

సిద్ధరామయ్య నా కొడుకు పట్ల వ్యతిరేకంగా ఉంటున్నారు. ఈ ఐటీ దాడుల వెనుక ఆయన ఉన్నారు. నా కొడుకు ఎదుగుదలను చూసి ఓర్వలేక హాని తలపెట్టాలని చూస్తున్నారు. సిద్ధారామయ్య నా కొడుకును పలుమార్లు ఉపయోగించుకొని.. నమ్మకం ద్రోహం చేశారు. నా కొడుక్కి రాజకీయంగా ఎంతోమంది శత్రువులు ఉన్నారు. వారిలో కాంగ్రెస్‌కు చెందిన కొందరు నేతలు ఉన్నారు అని ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ఒకరు స్పందించారు. ఆమె సీఎంకు వ్యతిరేకంగా అలా ఎందుకు మాట్లాడారో తెలియడం లేదని అన్నారు. అయితే.. ఈ వ్యాఖ్యలను మంత్రి సోదరుడు డీకే సురేశ్ తోసిపుచ్చారు. మీడియా ఒత్తిడి కారణంగానే ఆమె అలా మాట్లాడరని చెప్పుకొచ్చారు. డీకే శివకుమార్ వెంట సీఎం, పార్టీ కార్యకర్తలంతా అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

దాదాపు 300 మంది సిబ్బంది నిర్విరామంగా శివకుమార్, ఆయన సన్నిహితుల ఇళ్లపై సోదాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకూ మొత్తం రూ.11.43కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే.. ఈ నగదంతా మంత్రి శివకుమార్‌కు సంబంధించింది కాదని ఆయన సోదరుడు సురేశ్ పేర్కొన్నారు.

# రాఖీ గిఫ్ట్ : బస్సుల్లో ఉచిత ప్రయాణం

లక్నో : ఉత్తరప్రదేశ్ మహిళలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ రక్షాబంధన్ కానుక ఇచ్చారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకుని మహిళలు ఆ రోజు ఉచితంగా ఎక్కడికైనా బస్సులో ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రాంతానికైనా టిక్కెట్ కొనకుండా ఆగస్టు 6 అర్ధరాత్రి నుంచి ఆగస్టు 7 అర్ధరాత్రి వరకు మహిళలు ఈ ఉచిత రైడ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చని ప్రకటించారు.

ఈ మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రోడ్డు, రవాణా కార్పొరేషన్‌కు యోగిఆదిత్యానాథ్ ఆదేశాలు జారీచేసినట్టు అధికారులు తెలిపారు. ఉచితంగా బస్సులో మహిళలు సురక్షితంగా ప్రయాణించేలా రక్షణ కల్పించాలని ఆ రాష్ట్రప్రభుత్వం పోలీసులను కూడా ఆదేశించింది.

# గిరీష్‌భాయ్ షా అమూల్య క్షణాల ఆనందంతో 10వ వార్షికోత్సవాన్ని వేడుక చేసుకున్న రిలయన్స్ జ్యుయెల్స్

## "కొనుగోలుదారుల నుంచి అందిన ప్రోత్సాహానికి రిలయెన్స్ జ్యుయెల్స్ కృతజ్ఞతలు"



గుంటూరు : పదో వార్షికోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో రిలయెన్స్ జ్యుయెల్స్ తన కొనుగోలుదారుల అ మూల ఆనందదాయక అనుభూతులను వేడుక చేసుకోవడాన్ని కొనసాగిస్తోంది. భార్య 60వ పుట్టిన రోజు వేడుక చేసుకుంటున్న సందర్భంగా భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న ఆనంద దాయక క్షణాలతో కూడిన ఒక నూతన వీడియోను ఈ బ్రాండ్ విడుదల చేసింది. 60వ పుట్టిన రోజును వేడుక చేసుకోవడం గొప్ప విశేషమేమీ కాకపోయినప్పటికీ, జీవితంలో ఎదురయ్యే మిట్టపల్లాలను అధిగమిస్తూ, అర్థాంగి పట్ల భిన్న రకాలుగా ప్రేమను వ్యక్తం చేయడం మాత్రం మధురజ్ఞాపకాలను అందిస్తుంది. అలాంటి గాథను ఒక దాన్ని రిలయన్స్ జ్యుయల్స్ అందిస్తోంది. గిరీష్ భాయ్ షా ఆనందదాయక క్షణాలను మరియు భార్య 60వ పుట్టిన రోజు సందర్భం గా ఆయన ఆమె పట్ల తన ప్రేమను వ్యక్తం చేసిన తీరును ఇందులో చూడవచ్చు. ఆయన తన భార్యకు ఎలా అండగా నిలిచాడో మరియు వారి అనుబంధాన్ని ఏది మరింత పటిష్ఠం చేసిందో ఇందులో చూడవచ్చు. పదేళ్ళ ప్రయాణంలో భాగమైన ప్రతీ ఒక్కరికీ రిలయన్స్ జ్యుయల్స్ తన ధన్యవాదాలు తెలియజేస్తోందిమరియు బంగారు ఆభరణాల తయారీ చార్జీలపై 50% వరకు మరియు వజ్రాభరణాల తయారీ చార్జీలపై 100 శాతం వరకు తగ్గింపును 2017 ఆగస్టు5 నుంచి ఆగస్టు15 వరకు అందిస్తోంది. అంతేగా కుండా ఎస్‌బీఐ క్రెడిట్ & డెబిట్ కార్డులపై 5% అదనపు తగ్గింపు పొందవచ్చు. (నిబంధనలు వర్తిస్తా యి). దేశవ్యాప్తంగా అన్ని రిలయన్స్ జ్యుయల్స్ షోరూమ్స్‌లోనూ ఈ ఆఫర్లను వినియోగించుకోవచ్చు. మీ సమీపంలోని షోరూమ్‌ను @ https://goo.gl/wnBJvSలో చూడవచ్చు.

ఈ సందర్భంగా రిలయన్స్ జ్యుయెల్స్ సీఈఓ శ్రీ సునీల్ నాయక్ మాట్లాడుతూ, "మా కొనుగోలుదారుల హృదయాల్లో మేము భాగంగా ఉన్న మధుర క్షణాలకు రిలయన్స్ జ్యుయల్స్ గుర్తిస్తుంది. మా 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆ అందమైన మధురక్షణాలను మేము వేడుక చేసుకుంటున్నాం. మాపై కొనుగోలుదారులు నానాటికీ కనబరుస్తున్న అధిక విశ్వాసం మరియు లాయల్టీలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం" అని అన్నారు.

"అనుబంధాలను మరింత పటిష్ఠం చేసేవి పెద్ద పెద్ద సంఘటనలు కాదని, చిన్న చిన్న ఆనందదాయక క్షణాలేనని ఒక బ్రాండ్‌గా రిలయన్స్ జ్యుయల్స్ విశ్వసిస్తుంది. పటిష్ఠమైన వివాహబంధానికి పునాది సంతోషదాయక క్షణాలు మాత్రమే కావు. కష్టాల్లో అందే తోడ్పాటు ఆ అనుబంధాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది. గిరీష్‌భాయ్ ఉదంతం ద్వారా దీన్ని చాటిచెప్పేందుకు మేము ప్రయత్నించాం" అని అన్నారు.

ఈ వార్షికోత్సవం సందర్భంగా రిలయన్స్ జ్యుయెల్స్ ఇలాంటి అందమైన కథల ద్వారా "10 ఏళ్ళు. అంతులేని ఆనందాలు. ప్రతీ క్షణం అమూల్యం" అనే దాన్ని చాటి చెబుతోంది.


### విద్యుత్ బిల్లులు సులభతరంగా చెల్లించేందుకు

# భారత్ క్యూఆర్, భీమ్ యాప్

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ నాయక్



విశాఖపట్నం : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ బిల్లులను సులభతరంగా, నగదు రహితంగా చెల్లించేందుకు వీలుగా భారత్ క్యూఆర్, భీమ్ యాప్‌లను ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానం చేసి వినియోగదారుల కొరకు ఏపీఈపీడీసీఓల్ వెబ్‌సైట్ ద్వారా ఈస్ట్రన్ పవర్ మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు నూతనంగా ప్రారంభించామని సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎం. నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత్ క్యుఆర్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించుటకు వినియోగదారులు మొదట భారత్ క్యుఆర్ పేమెంట్ విధానమున్న బ్యాంక్ యాప్‌లో రిజిస్టర్ చేయించుకోవలెను. ఏపీఈపీడీసీఎల్ వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏపీఈస్టర్న్‌పవర్.కామ్ ద్వారా చెల్లించవలసిన బాకీ మొత్తమును పొంది బిల్ డెస్క్‌పేమెంట్ గేట్ వే ద్వారా పేమెంట్ చానెళ్లు లిస్టులో భారత్ క్యూఆర్ సెలెక్ట్ చేసుకోవలెను. డైనమిక్ క్యూఆర్ జనరేట్ అయిన తరువాత భారత్ క్యూఆర్‌ను బ్యాంక్ మొబైల్ యాప్‌తో స్కాన్ చేయవలెను. బ్యాంక్ మొబైల్ యాప్‌లో కన్‌ఫర్‌మేషన్ రిక్వస్ట్ వచ్చిన తరువాత పేమెంట్ రశీదు ఏపీఈపీ డీసీఎల్ వెబ్‌సైట్‌లో పొందవచ్చును.




యుపిఐ భీమ్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవలెను.

(ఇది ఆండ్రాయిడ్ మరియు యాప్ స్టోర్స్ ఐఓఎస్ ఉన్న మొబైళ్ల ఫోన్‌లకు మాత్రమే) ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమ బ్యాంక్ అకౌంట్ నెంబరును రిజిస్టరు చేసుకోవలెను.

ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌తోను ఆన్‌లైన్ బిల్లు పేమెంట్‌లో ఉన్న భీమ్ యుపిఐ సెలక్ట్ చేసి సర్వీసు కనెక్షన్ నెం. నమోదు చేసిన తరువాత బిల్లు తెలుస్తుంది. వినియోగదారులు తమ మొబైల్ నెం. మరియు విపిఎ (విర్ట్యువల్ పేమెంట్ ఎడ్రస్) నమోదు చేయాలి. వినియోగదారుని యొక్క భీమ్ యాప్‌లో కన్ఫర్‌మేషన్ రిక్వస్ట్ వచ్చిన తరువాత ఆమోదించవలసి ఉంటుంది. రశీదు ఏపఈపీడీసీఎల్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఈ రెండు యాప్‌ల ద్వారా మరియు ఇంతకు ముందు వున్న నగదు రహిత చెల్లింపు పద్ధతులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపీఈస్టర్న్‌పవర్.కామ్ లో పే బిల్లు ఆన్ లైన్ ఆప్షన్ ద్వారా, నెట్ బ్యాంకింగ్ సదుపాయం గల వారు ఎలక్ట్రానిక్ బిల్ ప్రెజెంటేషన్ మరియు చెల్లింపు (ఇబిపీపీ) ద్వారా ఈస్ట్రన్ పవర్ పవర్ మొబైల్ యాప్ ద్వారా, పీటీఎం) ద్వారా సమయం, శ్రమ వృధా కాకుండా వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని సిఎండి ఎం.ఎం. నాయక్ తెలిపారు.





నగరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా గృహిణులు లక్ష్మీదేవిని చక్కగా కలశ రూపంలో అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అక్కయ్యపాలెం సంగం ఆఫీస్ దరి లక్ష్మీదేవిని అలంకరించి కొలిచిన తీరు.

# మరిన్ని చిక్కుల్లో చిదంబరం కుమారుడు



చెన్నై: కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం మరిన్ని చిక్కుల్లో పడ్డారు. ఫెమా నిబంధనల ఉల్లంఘన కేసులో ఆయనపై లుక్ అవుట్ నోటీస్ జారీ అయింది. సీబీఐ తనకు లుక్ అవుట్ నోటీస్ జారీ చేయకుండా చూడాలని ఇప్పటికే కార్తీ చిదంబరం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఇవాళ కోర్టు ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. వివరణ ఇవ్వాల్సిందిగా హెూంశాఖను ఆదేశించి.. విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఇంద్రాణి, పీటర్ ముఖర్జీకి చెందిన ఐఎన్ఎక్స్ మీడియా వ్యవహారంలో విచారణకు హాజరు కావాల్సిందిగా సీబీఐ కార్తీకి సమన్లు జారీ చేసింది. అయితే ఆయన మాత్రం వీటికి సమాధానం చెప్పకుండా మద్రాస్ హైకోర్టుకు వెళ్లారు. తనకు లుక్ అవుట్ నోటీస్ జారీ అయిందా లేదా అన్న విషయంపై మాత్రం కార్తీ వివరణ ఇవ్వలేదు. కొన్ని రోజుల కిందట కార్తీ ఇంట్లో సీబీఐ సోదాలు నిర్వహించింది.

తాను దేశం వదిలి ఎక్కడికీ పోవడం లేదని, విచారణకు పూర్తిగా సహకరిస్తానని మాత్రం కార్తీ తెలిపారు.

# టికెట్టు లేని ప్రయాణీకులనుంచి రు. 7,94,145లు వసూలు

విశాఖపట్నం : రైళ్లలో గత నెల 29 నుంచి ఇప్పటి వరకు జరిగిన తనిఖీలలో పలు టిక్కెట్ లేని ప్రయాణీకుల నుంచి రూ. 7,94,145లు వరకు తనిఖీ అధికారులు టికెట్లు మరియు జరిమానాల రూపంలో వసూలు చేశారు.

దాదాపు 200 రైళ్లలో తనిఖీలు నిర్వహించి 2908 టికెట్ లేని ప్రయాణీకులను గుర్తించి వారి నుంచి ఈ మొత్తాన్ని వసూలుచేశారు. వాల్తేరు రైల్వే డివిజన్‌లో క్రమం తప్పకుండా ప్రయాణీకుల తనిఖీ నిర్వహిస్తున్నారు.

రైల్వే స్టేషన్‌లో వికలాంగులు, వృద్ధులకు వీల్‌చైర్లు

రైల్వే స్టేషన్‌లో రోగులకు, వయోజనులకు, దివ్యాంగుల మరియు ఇతర ప్రయాణీకులకై చక్రాల బండి (వీల్ చైర్) ప్లాట్ ఫాం నెం. 1లో అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు. అవసరమైన ప్రయాణీకులు వీటిని ఉచితంగా ఉపయోగించుకోగలరు. దీని ఉపయోగానంతరం తిరిగి ప్లాట్ ఫాం నెం. 1లో గల రైల్వే కార్యాలయానికి అప్పగించాల్సిన బాధ్యత ప్రయాణీకులదే. రైల్వే స్టేషన్‌లో పోర్టర్ ద్వారా దీనిని వినియోగించుకునేందుకు రూ. 50లు మాత్రమే చెల్లించి వినియోగించుకోగలరు.

## అమీర్‌పేటలో డ్రగ్స్ ముఠా అరెస్టు




అమీర్‌పేట్: మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అమీర్‌పేట్ మైత్రివనం వద్ద నార్కోటిక్ డ్రగ్స్ అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచార మందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. మైత్రివనం వద్ద మకాం వేసిన ఆరుగురి సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 2.5 కేజీల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఎస్సార్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

## హమ్మయ్య.. లాభాలే..!

ముంబయి: గత రెండు రోజులుగా నష్టాల్లో కూరుకుపోయిన స్టాక్‌మార్కెట్లు వారాంతంలో కోలుకున్నాయి. ఆసియా మార్కెట్ల ప్రభావంతో ఆరంభంలో నష్టాలను చవిచూసినప్పటికీ.. మధ్యాహ్నానికి లాభాల బాటపట్టాయి. బ్యాంకింగ్ రంగాల షేర్లు, ఆయిల్ కంపెనీల అండతో లాభాలతో ముగిశాయి. క్రితం రెండు సెషన్లలో 337 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్.. శుక్రవారం ఉదయం కూడా నష్టాలతోనే ప్రారంభమైంది. ట్రేడింగ్ ఆరంభంలో 76 పాయింట్ల నష్టంతో మొదలైన సూచీ.. ఒక దశలో 32,112 వద్ద కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అయితే బ్యాంకింగ్ రంగాల షేర్లు మెరుగుపడటంతో మధ్యాహ్నానికి కోలుకున్న సెన్సెక్స్.. మార్కెట్ ముగిసే సమయానికి 87 పాయింట్ల లాభంతో 32,325 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా ఆరంభ ట్రేడింగ్‌లో నష్టాలను చవిచూసి.. చారిత్రక 10వేల మార్క్ కిందకు పడిపోయింది.

## గీతం వేదికగా "ఎపి బయో" అంతర్జాతీయ సదస్సు

### 10, 11 తేదీలలో ప్రఖ్యాత శాస్త్రవేత్తల రాక

సాగర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ లో బయోటెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో జరుగుతున్న ప్రణాళికాయుత కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో గీతం విశ్వవిద్యాలయం వేదికగా "ఎపి బయో-2017" పేరిట అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డవలప్‌మెంట్ బోర్డు, గీతం విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో స్టాన్‌ఫర్డ్ వంటి ప్రఖ్యాత సంస్థలతో పాటు దేశంలోని పలు ప్రముఖ పరిశోధనా కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు పాల్గొను న్నారని సదస్సు కన్వీనర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి తెలిపారు. బయోటెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గీతం విశ్వవిద్యాలయాన్ని బయోటెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద ఎంపిక చేశామని ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో బయోటెక్నాలజీ రంగంతో పాటు వ్యవసాయ, సముద్ర సంబంధ ఉత్పత్తుల రంగంలో బయోటెక్నాలజీ పాత్ర, జీవ శాస్త్రాలు, ప్రజారోగ్యం, ఔషధ రంగంకు సంబంధించిన అంశాలపై శాస్త్రవేత్తలు ప్రసంగిస్తారని తెలిపారు. ఔషధ రంగం పై ప్రత్యేక చర్చలు ఉంటాయన్నారు. సదస్సులో యువ శాస్త్రవేత్తలకు ప్రత్యేక చర్చాగోష్ఠి ఉంటుందని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొనదలచిన వారు ఇతరత్రా సమాచారం కోసం గీతం విశ్వవిద్యాలయంలో ఎపి బయో అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ కార్యాలయాన్ని సంప్రదిం చవచ్చునని, వివరాలకు సదస్సు వెబ్‌సైట్ www.apbio.gitam.edu ను పరిశీలించ వచ్చునని సూచించారు.

## సిట్ కస్టడీకి కమింగ

హైదరాబాద్: డ్రగ్స్ కేసులో మరింత లోతైన దర్యాప్తు మొదలవుతోంది. డ్రగ్స్ కేసులో కీలక నిందితుడిగా పేర్కొంటూ అరెస్టుచేసిన నెదర్లాండ్స్‌కు చెందిన మైక్ కమింగను ఆబ్కారీ శాఖ సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

వైద్య పరీక్షల అనంతరం కమింగను సిట్ విచారించనుంది.

మూడు రోజులపాటు తమ కస్టడీకి తీసుకున్న సిట్ హైదరాబాద్‌లో డ్రగ్స్ ఎవరెవరికి, ఏయే ప్రాంతాల్లో సరఫరా చేశాడనే వివరాలను రాబట్టనున్నట్లు సమాచారం.

# తెదేపాకు మాజీ ఎమ్మెల్యే రాజీనామా



ఒంగోలు: ప్రకాశం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెదేపాకు రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రాంబాబు.. వైకాపా అభ్యర్థి అశోక్‌పై ఓడిపోయారు. అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైకాపా ఎమ్మెల్యే అశోక్ గతేడాది తెదేపాలో చేరిపోయారు. ఈ విషయమై గిద్దలూరు నియోజకవర్గ తెదేపా ఇంఛార్జ్‌గా ఉన్న అన్నా రాంబాబు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే పార్టీ పెద్దల వద్ద తన అభ్యంతరాలను మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. అయితే ఏ పార్టీలో తాను చేరేది లేదని స్పష్టం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయింపులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు తెలిపారు.




# టీమిండియా 622-9 డిక్లేర్



## శ్రీలంక 50/2

కొలంబో: శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు సాధించింది టీమిండియా. 9 వికెట్లకు 622 పరుగుల దగ్గర ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. చెతేశ్వర్ పుజారా (133), రహానే (132) సెంచరీలకు తోడు.. జడేజా (70 నాటౌట్), సాహా (67), కేఎల్ రాహుల్ (57), అశ్విన్ (54)లు హాఫ్ సెంచరీలు చేశారు. తొలి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 600 చేసిన భారత్.. ఇప్పుడు ఆ స్కోరును మించి సాధించింది. దీంతో ఈ మ్యాచ్‌పైనా కోహ్లి సేన పట్టు బిగించినట్లే. గాలె టెస్టులో వన్డే తరహాలో ఆడి పరుగులు రాబట్టిన పాండ్య ఈ సారి నిరాశపరిచాడు. 132.4వ ఓవర్‌లో 20 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పాండ్య వెనుదిరిగాడు.

ఈ రోజు రెండో సెషన్ ముగిసే సమయానికి భారత్ 7 వికెట్ల నష్టానికి 553 పరుగులు చేసింది. రెండో సెషన్‌లో భారత్ దూకుడుగా ఆడింది. ఈ సెషన్లో 30 ఓవర్లు ఆడిన భారత్ 2 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. పాండ్య ఔటవ్వడంతో క్రీజులోకి వచ్చిన జడేజా స్కోరు బోర్డును పరిగెత్తిస్తున్నాడు. సాహా-జడేజా జోడీ 8వ వికెట్‌కి అజేయంగా 57 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. భారీ లక్ష్యంతో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంకకు శుభారంభం దక్కలేదు. అశ్విన్ (2/38) దెబ్బకు రెండో ఓవర్ చివరి బంతికి ఉపుల్ తరంగా పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com